నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | మంగళవారం 21-4-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 230 | పేజీలు:4 | వెల: రూ.1/-

ఆటోడ్రైవర్ల ఖాతాల్లో 5వేలు-ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): లాక్ డౌన్ కొనసాగుతుండటంతో రవాణా నిలిచిపోయి..ఆటో రిక్షా డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో లాక్ డౌన్ తో ఇబ్బంది పడుతున్న ఆటోరిక్షా, టాక్సీ, ఈ-రిక్షా డ్రైవర్లకు ఢిల్లీ ప్రభుత్వం సాయమందిస్తోంది. డ్రైవర్ల కుటుంబానికి రూ.5 వేల చొప్పున ప్రభుత్వం వారి ఖాతాల్లో జమచేస్తోంది.ఢిల్లీ రవాణా శాఖ మంత్రి కైలాశ్ గెహ్లోట్ ఈ విషయమై మీడియాతో మాట్లాడుతూ..మొత్తం మాకు ఆటోరిక్షా, టాక్సీ, ఈ-రిక్షా డ్రైవర్ల నుంచి ఆర్థిక సాయం కింద 1.6 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటివరకు 23వేల మంది డ్రైవర్ల బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమచేయడం జరిగింది. మరో 20వేల మంది డ్రైవర్ల వెరిఫికేషన్ పక్రియ పూర్తయింది. వారికి కూడా నగదు పంపిణీ చేస్తామని చెప్పారు.

ఉద్యోగులను తొలగించొద్దు: మంత్రి కేటీఆర్

హైదరాబాద్:, ఏప్రిల్20 విపత్కర పరిస్థితుల్లో కార్మికులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు పరిశ్రమల యాజమాన్యంపై ఉందని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఒక్క కార్మికుడిని కూడా ఉద్యోగం నుంచి తొలగించొద్దని కేటీఆర్ స్పష్టం చేశారు. జిల్లాల కార్మిక, పరిశ్రమలశాఖ అధికారులతో మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

'కార్మికులకు జీతాలు చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పరిశ్రమలకు కూడా విద్యుత్ బిల్లులు, ఆస్తిపన్ను చెల్లింపులో ప్రభుత్వం అనేక వెసులుబాటు కల్పించింది. వలస కార్మికులకు 12 కిలోల బియ్యంతో పాటు రూ.500 నగదు అందజేస్తున్నాం. వలస కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ తీసుకున్న చర్యలను ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని' కేటీఆర్ పేర్కొన్నారు.

కెసిఆర్ కఠిన ప్రమతోనే కరోనా కట్టడి

రైతుల ధాన్యం కొనుగోళ్లలో దూరదృష్టి
వైద్యుల సేవలు నిరుపమానం: మంత్రి ఎర్రబెల్లి

వరంగల్,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో రెండు ప్రధాన సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటున్న నాయకుడు సిఎం కెసిఆర్ అని రాష్ట్ర పంచాయ తీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. కరోనా నుంచి ప్రజలను కాపాడడం, రైతులు పండించిన ధాన్యాన్ని మొత్తంగా కొనుగోలు చేసే బాధ్యతను భుజాన వేసుకున్నారని అన్నారు. ఈ రెండు సమస్యలను అధిగమిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. మంత్రి ఎర్రబెల్లి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. ముందుగా జనగామ జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్‌లో వైద్యులకు మంత్రి పీపీఈ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యులు చేస్తున్న సేవల ను కొనియాడారు. వారి సేవలు అమోఘ ంమన్నారు. వారు ప్రాణాలు కాపాడుతున్న దేవుళ్లని అన్నారు. విధినిర్వహణలో వారు చూపుతున్న తెగువను అందరూ మెచ్చుకో వాలన్నారు. డాక్టర్ల కృషి లేకుంటే ఇవాళ తెలంగాణలో కరోనా కట్టడి అయ్యేది కాదన్నారు. ప్రాణాలకు తెగించి వారు సేవ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జడ్పీ చైర్మన్ వంగాల తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పాలకూర్తి నియోజకవ ర్గం దేవరుప్పుల మండల కేంద్రంలో ఎర్రబెల్లి ట్రస్టు తరపున నిరుపేదలకు నిత్యావరస సరుకులు పంపిణీ చేశారు. పాలకూర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం బుర్హాన్‌పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే వరంగల్ రూరల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతాంగ సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. పంటకు సాగు నీరు.. పెట్టుబడికి సాయం.. ప్రమాదవశాత్తు చనిపోతే రైతు బీమా వంటి అత్యున్నత పథకాలను తీసుకువచ్చిన మహానాయకుడుగా సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతాడని అన్నారు. సామాజిక దూరం, వ్యక్తిగత పరిశుభ్రత, స్వీయ నియంత్రణ, ప్రతిఒక్కరూ మాస్కులు ధరించడం వంటి రక్షణ చర్యలు పాటిస్తే కరోనా కట్టడి సులభమేనని అన్నారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతోనే రాష్ట్రంలో కరోనా వైరస్ వ్యాప్తిని కట్టడి చేయడంలో సఫలమవుతున్నామన్నారు. రైతులు కొను గోలు కేంద్రాలకు తీసుకొచ్చిన పంట ఉత్పత్తుల తూకంలో మోసం చేయొద్దని అన్నారు.

మరోమారు వక్రబుద్ధిని చూపిన పాక్ ప్రధాని

కరోనా వ్యాప్తికి ముస్లింలను టార్గెట్ చేశారని వ్యాఖ్యలు
ఇమ్రాన్ వ్యాఖ్యలను ఘాటుగా తిప్పికొట్టిన భారత్

న్యూఢిల్లీ,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): మహమ్మారి కరోనా వైరస్‌తో ప్రపంచ దేశాలన్నీ అతలాకుతలం అవుతుంటే పాకిస్తాన్ మాత్రం మరోసారి తన వక్ర బుద్ధిని చూపింది. ఆదేశ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ భారత్ ప్రభుత్వం అసత్య ఆరోపణలకు దిగారు. భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తికి ఆ దేశంలోని ముస్లింలనే సాకుగా చూపుతూ.. తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ ఇమ్రాన్ మాటల యుద్దానికి దిగారు. అలాగే దేశంలో ముస్లింల పట్ల వ్యవహరించే తీరు సరైనది కాదంటూ చౌకబారు విమర్శలు చేశారు. భారత్‌లో కరోనా వ్యాప్తికి ముస్లింలే కారణమంటూ ఉద్దేశపూర్వకంగా ముస్లింలను లక్ష్యంగా చేసుకున్నారంటూ వ్యాఖ్యానించారు. దీంతో పాక్ ప్రధాని ఇమ్రాన్ వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం ఘాటుగా స్పందించింది. పాకిస్తాన్‌లో కరోనా వ్యాప్తిని అరికట్టలేకనే భారత ప్రభుత్వంపై ఇమ్రాన్ దిగాజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారంటూ విమర్శలను తిప్పికొట్టింది. పాక్‌లో కరోనా బారినపడిన వారికి కనీస వైద్య సదుపాయాలు లేవని వాటి నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే ఇలా మాట్లాడుతున్నారని కౌంటర్ ఇచ్చింది. ఇతర దేశాలపై లేనిపోని ఆరోపణలు చేసే బదులుగా సొంత దేశ ప్రజలను ఆదుకోవాలని హితవు పలికింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. కాగా భారత్‌పై ఇమ్రాన్ ఇప్పటికే అనేక సార్లు మాటల దాడికి దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ నిరాధారమైన నిందలు వేస్తోందని భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. విదేశాంగ శాఖ ప్రతినిధి అనురాగ్ శ్రీవాస్తవ మాట్లాడుతూ... పాకిస్తాన్ నాయకత్వం తన అంతర్గత పరిస్థితి నుండి దృష్టిని మళ్ళించడానికి ఇటువంటి ఆరోపణలు చేస్తోంది. కరోనాపై జరుగుతున్న యుద్ధంపై దృష్టి పెట్టడానికి బదులు, పాకిస్తాన్ తన పొరుగువారిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని అన్నారు.

చరిత్రలో నేటినిజం



కం॥ మస్తకమున.... నటనమునకు
పుస్తకముగ పేరు గాంచి... మదమొసగ కళా
కస్తూరిక నందించగ
ప్రస్తుతి చేసెదను నేను "రావు రమేష్"॥

(ఏప్రిల్ 21 రావు రమేష్ పుట్టిన రోజు..)

-రాధశ్రీ
సెల్: 9494481210

డాక్టర్లు, ఆశావర్కర్లపై దాడి

54మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

బెంగళూరు,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): బెంగళూరు నగరంలోని పడరాయనపురాలో ఆదివారం రాత్రి జరిగిన హింసకు కారకులైన 54 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో 20 మందికిపైగా నేరస్థులే అని పోలీసులు నిర్ధారించారు. కోవిడ్-19 సభ్యలతో సంబంధాలు ఉన్న 58 మందికి క్వారంటైన్‌కి తరలించేం దుకు వెళ్లిన బీబీఎంపి డాక్టర్లు, ఆశా వర్కర్లపై పడరాయనపురాలో కొందరు మూకదాడికి పాల్పడిన విషయం తెలిసిందే. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడ విద్యుత్‌ను నిలిపివేసి.. వైద్య సిబ్బందిని కాపాడారు. పోలీసులు లాక్‌డౌన్ నేపథ్యంలో ఏర్పాటు చేసిన బ్యారికేడ్లను కూడా స్థానికులు ధ్వంసం చేశారు. పశ్చిమ బెంగళూరులోని ఈ ప్రాంతంలో 17కుపైగా కరోనా పాజిటివ్ కేసులు నమోదు కావడంతో.. ఆ ప్రాంతాన్ని అధికారులు సీజ్ చేశారు. తబ్లిగీ జమాత్‌కు వెళ్లిన వచ్చిన ఇద్దరికి తొలుత కరోనా ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. వారి నుంచి మరో 15 మందికి ఈ వైరస్ సోకినట్లు తెలుస్తోంది. అయితే తమను నిత్యావసరాల కోసం కూడా అడుగు బయటపెట్టనివ్వడం లేదనే కోపంతోనే స్థానికులు ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది.

కొత్తగా 1,553 కరోనా పాజిటివ్ కేసులు నమోదు

కరోనా నుంచి కోలుకున్న 2,546 మంది డిశ్చార్జ్
543 మంది మృతి చెందారన్న కేంద్రం

న్యూఢిల్లీ,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): దేశంలో కరోనా వైరస్ వేగంగా విస్తరిస్తోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా కొత్తగా 1,553 కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాగా, 36 మంది మృతి చెందారు. దీంతో భారత్‌లో కరోనా కేసుల సంఖ్య 17,265కు చేరింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ సోమవారం ఉదయం హెల్త్ బులిటెన్ విడుదల చేసింది. దేశంలో ఇప్పటివరకు కరోనా నుంచి కోలుకున్న 2,546 మంది డిశ్చార్జ్ కాగా, 543 మంది మృతిచెందారని తెలిపింది. దేశంలో ప్రస్తుతం 14,175 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నాయని పేర్కొంది. దేశంలో అత్యధికంగా మహారాష్ట్రలో 4,203 కరోనా కేసులు నమోదు కాగా, 223 మంది మృతిచెందారు. ఆ తర్వాత ఢిల్లీలో 2,003, గుజరాత్‌లో 1,743, మధ్యప్రదేశ్‌లో 1,407, రాజస్తాన్‌లో 1,478 , తమిళనాడులో 1,477, ఉత్తరప్రదేశ్‌లో 1,084 కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. మరోవైపు కేరళలో 402 మందికి కరోనా సోకగా.. అందులో 270 మంది కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. మగ్గురు మృతిచెందారు.

పాస్‌లు దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు

లాక్‌డౌన్ పొడిగింపుతో సిపి ప్రకటన

హైదరాబాద్,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ పొడిగింపు విషయంలో పాస్‌ల అనుమతిపై పునరాలోచిస్తామని నగర పోలీస్ కమిషనర్ అంజనీకుమార్ ట్విట్టర్ ద్వారా తెలిపారు. పాసులు దుర్వినియోగానికి పాల్పడితే రద్దు చేస్తామని స్పష్టం చేశారు. పాసుల దుర్వియోగంపై ప్రత్యేక బృందం పరిశీలిస్తోందని చెప్పారు. కరోనా వైరస్ నుంచి ప్రజలను కాపాడుకోవడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని సీపీ అంజనీకుమార్ వెల్లడిచారు. కరోనా వైరస్ నియంత్రణలో భాగంగా తెలంగాణలో మే 7 వరకూ లాక్‌డౌన్ కొనసాగింపు నేపథ్యంలో పాసుల దుర్వినియోగంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ అంజనీకుమార్ ట్వీట్ చేశారు. పాసులు దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పాసుల రివ్యూ చేయడానికి ప్రత్యేకంగా ఓ పోలీస్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు సీపీ పేర్కొన్నారు. ఒకవేళ పాసులు దుర్వినియోగం అవుతున్నట్లు తేలితే వాటిని రద్దు చేస్తామని స్పష్టం చేశారు. కరోనా వైరస్ విస్తృతం అవుతున్నందున ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు అంజనీకుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ట్వీట్ చేశారు. లాక్‌డౌన్ అమలులో ఉన్నప్పటికీ కొందరు ఉల్లంఘించి యధేచ్ఛగా బయట తిరుగుతున్నారు. దీంతో లాక్‌డౌన్ పాసుల జారీలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు. అత్యవసర పరిస్థితులు ఉంటేనే అనుమతి ఇవ్వనున్నారు. నగర పోలీసు విభాగ అధికారిక వెబ్‌సైట్ ఈ పాస్ కోసం దరఖాస్తు చేసుకునే పక్రియ ఆదివారం నుంచే ప్రారంభమైంది. ఇకనుంచి ఎవరూ పోలీసు కమిషనరేట్, ఇతర కార్యాలయాకు రాకుండానే వీటిని పొందవచ్చు. అత్యవసర, కీలక, నిత్యావసర సర్వీసులు అందిస్తున్న వ్యక్తులు, వాహనాలు, కార్యాలయాలకు చెందినవారికి మాత్రమే ఈ పాస్‌లు జారీ చేస్తామని కొత్వాల్ అంజనీకుమార్ ప్రకటించారు. పోలీసు వెబ్‌సైట్‌లో ఉన్న అప్లై ఫర్ పాస్ అనే విభాగంలోకి ముందుగా ప్రవేశించాలి. అక్కడ పాస్ కోరుతున్న వారి గుర్తింపు కార్డు, ఫొటో అప్‌లోడ్ చేసి, ఫోన్ నంబరు, ఇతర వివరాలు పొందువరచాలి. వీటిని పరిశీలించిన తర్వాత స్పెషల్ బ్రాంచ్ పోలీసులు ఈ పాస్ జారీ చేస్తూ పొందు పరిచిన ఫోన్ నంబర్‌కు సందేశం పంపుతారు. ఇందులో ఉన్న లింకు ఆధారంగా సదరు వ్యక్తులు ఈ పాస్ డౌన్‌లోడ్ చేసుకుని, కలర్ ప్రింట్ ఔట్ తీసుకోవాలి. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే పోలీసు అధికారులకు కూడా ఈ పాస్ పైన ఉండే క్యూఆర్ కోడ్‌ను రీడ్ చేసే పరికరాలు అందిస్తున్నారు. ఈ పాస్‌లను వీటితో స్కాన్ చేసిన వెంటనే పూర్తి వివరాలు వారికి తెలుస్తాయి. ఈ నేపథ్యంలోనే అప్‌లోడ్ చేసిన గుర్తింపు కార్డును తమ వెంట ఉంచుకోవాల్సి ఉంటుంది. ఈ?పాస్‌లను దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

రాష్ట్రంలో పాడిపరిశ్రమ సమస్యలపై ఆరా

లాక్‌డౌన్ పొడిగింపు తదితరాలు చర్చించిన తలసాని

హైదరాబాద్,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న లాక్‌డౌన్ తీరుపై కేంద్ర పశుసంవర్ధకశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్ రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో వచ్చేనెల 7వ తేదీ వరకూ లాక్‌డౌన్‌ను పొడిగిస్తూ తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి తలసాని వివరించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం 20వ తేదీ నుంచి ఇస్తున్నమినహాయింపులను రాష్ట్రంలో అమలు చేయడం లేదని మంత్రి వివరించారు. లాక్‌డౌన్‌ను మే 7వ తేదీ వరకూ పొడిగిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని చకకెప్పారు. రాష్ట్రంలో చేపలు, మాంసం, పశుగ్రాసం లభ్యత, పంపిణీ తదితర అంశాలపై కేంద్ర మంత్రి వాకబు చేశారు. ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి రాష్ట్రంలో చేపలు, మాంసం, గుడ్లు, పశుగ్రాసం, పాలు, ఆయా ప్రాంతాలకు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తలసాని వివరించారు. రక్షణ చర్యల్లో భాగంగా పశసంవర్ధక శాఖ సిబ్బందికి గ్లౌజ్‌లు, శానిటైజర్‌లను పంపిణీ చేసినట్టు కూడా తలసాని వివరించారు. ఇదిలావుంటే కరోనా నివారణకు అగ్నిమాపక, విపత్తు నివారణ శాఖ అధికారులు శానిటైజేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. హైదరాబాద్‌లో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి కాలనీలో ఫైర్ ఇంజన్లతో అధికారులు శానిటైజేషన్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి మహమూద్ అలీ, హైదరాబాద్ సీపీ అంజనీ కుమార్, స్థానిక ఎమ్మెల్యే బలాలా, ఫైర్ డీజీ సంజయ్ కుమార్ జైన్, అగ్నిమాపక, విపత్తు నివారణ అధికారులు పాల్గొన్నారు. లాక్‌డౌన్, సోషల్ డిస్టెన్స్ పాటించి కరోనా నివారణకు సహకరించాలని అధికారులు కోరారు. మే 7 వరకు ప్రతి ఒక్కరు లాక్‌డౌన్‌ను పాటించాలని హోం మంత్రి ప్రజలకు సూచించారు. హైదరాబాద్‌లో లాక్‌డౌన్‌ను పటిష్టంగా అమలు చేస్తున్నామని.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్విగ్గి, జోమోటో వారికి అనుమతి లేదని.. ఎవరైనా ఫుడ్ సప్లై కోసం బయటకు వస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. పాస్‌లు ఎవరైనా మిస్ యూజ్ చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని.. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి హెచ్చరించారు.

మే14,15 తేదీల్లో చార్‌ధామ్ యాత్ర

అప్పుడే తెరుచుకోనున్న కేదార్‌నాత్,బద్రీనాథ్ ఆలయాలు

హైదరాబాద్,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): ఇప్పటికే చార్‌ధామ్ సీజన్ ప్రారంభం కావాల్సి ఉన్నా కరోనా లాక్‌డౌన్‌తో ఆలస్యం అవుతోంది. ఉత్తరాఖండ్‌లో ఉన్న కేదారినాథ్, భద్రీనాథ్ ఆలయాలను భక్తుల కోసం తెరిచే సీజన్ ఇదే. కానీ ఈసారి కరోనా వైరస్ వల్ల ఆలయాలను కొంత ఆలస్యంగా తెరవనున్నారు. దీనికి సంబంధించిన వివరాల మేరకు మే 14వ తేదీన జ్యోతిర్లింగ క్షేత్రం కేదారినాథ్‌ను తెరవనున్నట్లు అధికారులు తెలిపారు. ఇక మే 15వ తేదీన బద్రీనాథ్ ఆలయాన్ని తెరుస్తామని చెప్పారు. కేదారినాథ్‌కు చెందిన ప్రధాన పూజారి భీమాశంకర లింగ ప్రస్తుతం మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి వస్తున్నారు. ఆయనతో పాటు అయిదుగురు అసిస్టెంట్లు ఉన్నారు. అయితే వీరిని రుదప్రయాగలో క్వారెంట్ చేసిన తర్వాతనే .. కేదారినాథ్ ఆలయానికి పంపనున్నారు. ఇక బద్రీనాథ్‌కు చెందిన ప్రధాన పూజారి బీ.శంకరన్ నంబూద్రి కేరళలోని కన్నూర్ నుంచి ఉత్తరాఖండ్‌కు వస్తున్నారు. ఆయన్ను చమోలీలో క్వారెంటైన్ చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న లాక్‌డౌన్ నిబంధనల ప్రకారం ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి ఎవరైనా వస్తే, వారిని క్వారెంటైన్ చేయాల్సిన అవసరం ఉంది. అందుకే రెండు ఆలయాల ప్రధాన పూజారులను క్వారెంటైన్ చేయనున్నారు.

నిజానికి ఏప్రిల్ 29 కేదారినాథ్, 30న బద్రీనాథ్ ఆలయాలను తెరవాల్సి ఉంది. కానీ ప్రధాన పూజారులు బయటి రాష్ట్రాల్లో ఉండడం వల్ల.. స్థానికంగా ఉన్న వారి అసిస్టెంట్లకు ఆలయాలు తెరిచే అవకాశం ఇచ్చారు. అయితే సాధారణ భక్తులకు మాత్రం ఆలయాలు తెరిచే తేదీలను కొత్తగా ప్రకటించారు. దాని ప్రకారం మే 14న కేదారినాథ్, 15న బద్రీనాథ్ ఆలయాలను తెరవనున్నారు.

ఆన్‌లైన్ ద్వారా ఫుడ్ డెలివరీ చేస్తే కేసులు పెడతాం: హైదరాబాద్ సీపీ

హైదరాబాద్, ఏప్రిల్20: కరోనా వైరస్ వ్యాప్తి దృష్ట్యా ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీపై నిషేధం విధించామని హైదరాబాద్ నగర పోలీస్ కమిషన్ అంజనీకుమార్ అన్నారు. ఆన్‌లైన్‌ద్వారా ఫుడ్ డెలివరీ చేస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. లాక్‌డౌన్ నేపథ్యంలో నగరంలో 12 వేల మంది పోలీసు సిబ్బంది 24 గంటలపాటు విధుల్లో ఉంటున్నారని చెప్పారు. దాతలు, జీహెచ్ఎంసీ సహకారంతో పేదలకు నిత్యావసర సరుకులు, శానిటైజర్లు, మాస్కులు, గ్లౌజులు, సబ్బులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లో 124 కంటైన్‌మెంట్ జోన్లు ఉన్నాయని చెప్పారు. లాక్‌డౌన్ సమయంలో రోడ్లపైకి వచ్చిన 69 వేలకుపైగా వాహనాలను సీజ్ చేశామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 49 వేల మందిపై కేసులు నమోదుచేశామని వెల్లడించారు.

లాక్‌డౌన్ సడలింపులపై వెనక్కి తగ్గిన కేరళ

కేంద్ర హోంశాఖఆదేశాలతో నిర్ణయం వాపస్

తిరువనంతపురం,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ నియంత్రణ చర్యల్లో భాగంగా విధించిన లాక్‌డౌన్‌ను సడలిస్తూ తీసుకున్న నిర్ణయంపై కేరళ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. బార్బర్ షాపులు తెరవడం, రెస్టారెంట్ల నిర్వహణ, బుక్ షాపులు తెరవడం, సరి-బేసి విధానంలో ప్రైవేటు వాహనాలకు అనుమతినిస్తూ జారీ చేసిన నిబంధనలను ఉపసంహరించుకుంది. కరోనా ఉధృతి పెరుగుతున్న తరుణంలో అత్యవసరం కాని సేవలకు అనుమతినిస్తూ కేరళ సహా ఇతర రాష్ట్రాలు నిబంధనలు సడలించడంపై కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. లాక్‌డౌన్ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా మహమ్మారి మరింత విజృంభిస్తుందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం కేంద్రం జారీ చేసిన గైడ్‌లైన్స్‌ను యథావిధిగా అమలు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కార్యదర్శి అజయ్ భల్లా కేరళ ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ క్రమంలో తొలుత నిబంధనల సడలింపుపై కేంద్ర మార్గదర్శకాలనే అమలు చేస్తున్నామన్న కేరళ ప్రభుత్వం... తాజాగా తన ఆదేశాలను వెనక్కి తీసుకుంది. సమాచార సమన్వయ లోపం వల్లే ఇలా జరిగిందని.. కేంద్ర నిబంధలను విరుద్ధంగా లాక్‌డౌన్ నిబంధనలకు సడలింపులు ఇవ్వబోమని స్పష్టం చేసింది. కరోనా తీవ్రత ఆధారంగా రాష్ట్రంలోని జిల్లాలను రెడ్, ఆరెంజ్ ఏ, ఆరెంజ్ బీ, గ్రీన్ జోన్లుగా విభజిస్తూ అక్కడ పాటించాల్సిన నిబంధనలపై కేరళ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కాసర్‌గడ్, కన్నూరు, మలప్పురం, కోజికోడ్ జిల్లాలను రెడ్ జోన్‌లో చేర్చి అక్కడ లాక్‌డౌన్ కఠినంగా అమలు చేస్తామన్న విజయన్ సర్కారు... పతనంతిట్ట, ఎర్నాకులం, కొల్లాం జిల్లాలను ఆరెంజ్ ఏ జోన్‌లో చేర్చి పాక్షిక నిబంధనలు అమలు చేస్తామని వెల్లడించింది. అదే విధంగా ఆరెంజ్ బీ జోన్‌లోని అలప్పుజ, తిరువనంతపురం, పాలక్కాడ్, వయనాడ్, త్రిసూర్ జిల్లాలు... కొట్టాయం, ఇడుక్కి జిల్లాలను గ్రీన్ జోన్ కింద పరిగణిస్తూ కొన్ని రంగాలకు మినహాయింపునిస్తున్నట్లు శనివారం ఆదేశాలు జారీ చేసింది. ఇక కేరళలో ఆదివారం నాటికి కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 401కి చేరింది. వీరిలో 270 మంది కోలుకుని డిశ్చార్జ్ కాగా... 129 మంది చికిత్స పొందుతున్నారు. 55,590 మంది అబ్జర్వేషన్‌లో ఉన్నారు.

త్వరితంగా ఇరిగేషన్ కాల్వల నిర్మాణం

భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తవ్వాలి
అధికారులతో సమీక్షలో మంత్రి హరీష్ రావు
పెన్షన్ల కోసం 850 కోట్లు విడుదల చేస్తున్నట్లు వెల్లడి

సిద్దిపేట,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల కాలువలకు పలుచోట్ల మిగిలిపోయిన, నీటి మళ్లింపునకు సంబంధించి అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని అధికారులను మంత్రి హరీష్ రావు ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులతో రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని మల్లన్నసాగర్, తపాస్‌పల్లి, గండిపల్లి రిజర్వాయర్లు, కాల్వలు, పిల్ల కాల్వల నిర్వహణపై అధికారులతో చర్చించారు. సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల్లో కాల్వలు, పిల్ల కాల్వలకు సంబంధించి భూ సేకరణ పక్రియపై అధికారులను ఆరా తీశారు. ఇంజనీర్ల ఆలోచనతో పాటు ప్రజలకు ఏం కావాలో.. వారి స్థాయిలో ఆలోచిస్తే ప్రజలకు శాశ్వతంగా నీటి వనరులు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. కాల్వల ద్వారా, ఎత్తుగా ఉండే ప్రాంతాలకు లిఫ్టుల ద్వారా నీరు అందించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. మల్లన్న సాగర్, రంగనాయకసాగర్ కాల్వలు, పిల్ల కాల్వలు, ఆయకట్టు కింద వచ్చే చెరువులు, కుంటలకు సంబంధించి వివరాలను అధికారులను మంత్రి హరీష్ రావు అడిగి తెలుసుకున్నారు. కాల్వలకు అడ్డంగా వచ్చే రోడ్లపై బ్రిడ్జిల నిర్మాణం తదితర విషయాల్లో అధికారులకు పలు సూచనలు చేశారు. కాల్వల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇకపోతే రాష్ట్రాన్ని కరోనా రహిత రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ లాక్‌డౌన్‌ను మే 7 వరకు పొడిగించారని హరీష్ రావు తెలిపారు. ఆసరా పెన్షన్లు ఇవ్వడం కోసం రూ. 875 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని మంత్రి వెల్లడించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కరోనా నుంచి కాపాడుకోవడం కోసమే లాక్‌డౌన్‌ను పొడగించడం జరిగిందని స్పష్టం చేశారు. కరోనా వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆదేశాలను పాటించుకోకుండా విచ్చలవిడిగా తిరిగితే రాష్ట్రాలన్ని బాధపడుతాయన్నారు.ఇటలీ, యూరప్ వంటి దేశాల పరిస్థితి ఎలా ఉందో మనం చూస్తున్నే ఉన్నామని, అలాంటి పరిస్థితి మనకు రావద్దనే ముందు చూపుతోనే మన సీఎం కేసీఆర్ లాక్‌డౌన్‌ను పొడిగించడం జరిగిందని చెప్పారు. అంతేగాక రేషన్ కార్టు లేనటువంటి వారికి నిత్యావసర సరుకులను పంపిణీ చేసిన దాతలకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ లేకపోయినా మళ్లీ ప్రతి రేషన్ కార్డు దారునికి 12 కిలోల బియ్యం రూ. 1500 ఇవ్వడం జరిగింతుందని వెల్లడించారు. వృద్ధులకు వితంతువులకు ఇచ్చే ప

నేటినిజం
మంగళవారం 21-4-2020

'అమ్మభాష కమ్మదనం'

'అమ్మభాష కమ్మదనం' అంటూ మాతృభాషకు ప్రాముఖ్యత ఇస్తూ పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు ప్రాముఖ్యతనిస్తూ విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయి. ఈ తరుణంలో ప్రభుత్వ బడులను రక్షించుకోవటానికి ఒక ప్రజాఉద్యమంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు సమాజ భాగస్వామ్యంతో ప్రాథమిక స్థాయినుండే ఆంగ్లమాధ్యమానికి పునాదివేస్తూ ప్రైవేట్ పాఠశాలల సూత్రాన్ని అనుసరిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు అత్యధిక విద్యార్థుల నమోదుతో విజయవంతంగా నడుస్తున్నాయి. అనగా ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ప్రైవేట్ పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం అనే మోజును తల్లిదండ్రుల్లో ప్రచారం చేయగానే తమ పిల్లలను ప్రవేట్ పాఠశాలకు, అదే విధంగా అదే ఆంగ్లమాధ్యమమును గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించగానే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తూ గొప్ప ఇంగ్లీష్ చదువులు చదువుతున్నారనే భ్రాంతిలో జీవిస్తున్నారు. ఈ తరుణంలో విద్యావేత్తలు, మేధావులు తత్వవేత్తలు, మనస్తత్వవేత్తలు పిల్లల విద్యపై శాస్త్రియంగా అధ్యయనం చేసి సిద్ధాంతీకరించిన 'కృత్యాధార విద్య', 'ప్రయోగ పూర్వక విద్య', 'చేయడం ద్వారా నేర్చుకోవడం' (లెర్నింగ్ బై డూయింగ్)లాంటి వినూత్నమైన విధానాలకు సమకాలీన విద్యావ్యవస్థలో చోటు ఉందా? అని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది.

ఆంగ్లమాధ్యమం అనే సంకెళ్ళ చుట్టూ తిరుగుతున్న విద్యావ్యవస్థకు గల ముఖ్యకారణం తల్లిదండ్రుల అమాయకత్వమా? ప్రైవేట్ పాఠశాల వ్యాపారమా? ప్రభుత్వ పాఠశాలల రక్షణాత్మక ధోరణి దాగి ఉందా అనేది విద్యావ్యవస్థలో రోజురోజుకు చర్చనీయాంశంగా మారుతుంది. పునాది స్థారయ నుండే ఇంగ్లీష్ విద్యనభ్యసించాలని కలలుకంటున్న నేటి సమాజంలో అనేక కమిటీలు, కమిషన్లు చెప్పిన విద్యావిధానం మరియు ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న జ్ఞానం అమలుఅవడానికి ఆస్కారం లేని అశాస్త్రియ విద్యావిధానం పాఠశాలలో కొనసాగుతూ ఉంది. తద్వారా విద్యార్థులు చదువంటే అధిక మార్కులురావాలనీ మానసిక ఒత్తిడికి గురై చదువులో వెనుకబడి ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు ఎదురుకావడం జరుగుతున్నాయి. అదేవిధంగా నేడు ప్రాథమిక స్థాయినుండి ఇంగ్లీష్ విద్యను బోధించే తరుణంలో ఉపాధ్యాయులు పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను పరిగణనలోకి తీసుకోకుండా విషయజ్ఞానాన్ని పిల్లలపై రుద్దడం జరుగుతుంది. నేటి విద్యాసంస్థలు బట్టీ చదువులతో ర్యాంకులను, మార్కులను చూపెడుతూ సమాజాన్ని మెప్పించే సంస్కృతినీ పెంచి పోషిస్తున్నారు. పిల్లల మానసిక పరిపక్వత ఆధారంగా విద్యనందించే సంస్కృతి ప్రతి పాఠశాలలో కొనసాగాలి. ఆధునిక కాలమాన పరిస్థితులకు అనుగుణంగా రూపుదిద్దుకున్న శాస్త్రియ కరీకులాన్ని నేడు పిల్లలకు అందించవలసిన అవసరం ఉంది. కావున పిల్లలకు పాఠ్యాంశాలు బోధించేటప్పుడు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ విద్యలో ఉన్న బోధనా పద్ధతులను అవలంబిస్తూ విద్య సామర్థ్యాలను సాధించాల్సిన అవసరం ఉంది. ఆంగ్ల మాధ్యమాన్ని బోధిస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు విద్యారంగ నిపుణులు సూచించిన శాస్త్రియ కరికులంతో కూడుకున్న ప్రభుత్వ పుస్తకాలను వినియోగిస్తూ ప్రైవేట్ పాఠ్యపుస్తకాలను నిషేధించాలి. అప్పుడు విద్యార్థులపై ఒత్తిడిని తగ్గి సృజనాత్మకతతో కూడుకున్న విద్యావిధానానికి బాటలుపడతాయి. ప్రాథమికస్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో ప్రతి సబ్జెక్టును బోధించడం ద్వారా విద్యార్థి పరిసరాలతో మమేకమైన జ్ఞానానికి దూరమై బట్టీచదువులను ఆశ్రయిస్తున్నాడు. కావున ఆంగ్లమును ఒక సబ్జెక్టుగానే బోధించాలి, లేదంటే ఆంగ్ల వాతావరణాన్ని ఉపాధ్యాయులు పాఠశాలలో కల్పిస్తూ బోధనచేయాలి. పాఠశాల విద్య అనేది విషయ పరిజ్ఞానానికి పరిమితం కాకుండా ఆటలు, పాటలు లాంటి వినోద కార్యక్రమాల ద్వారా పిల్లల్లోని ప్రతిభను వెలికితీయాలి. ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణకై ప్రభుత్వం దృష్టిపెట్టే ప్రతి గ్రామంలోని విద్యార్థులను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేరేటట్లు ప్రోత్సహించాలి. అదే విధంగా ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల్లోని ఫీజుల నియంత్రణకై దృష్టిపెట్టాలి. ప్రతి పాఠశాల అధునాతనమైన భవనాలతో మరియు విశాలమైన ఆటస్థలంతో వౌలిక వసతులపై శ్రద్ధచూపాలి. ఉపాధ్యాయులు ఆహ్లాదకరమైన వాతావరణంలో వినూత్నమైన కృత్యాలతో పిల్లల మానసిక, శారీరక వికాసం ఆధారంగా విద్యను బోధించాలి. విద్యలో నాణ్యతను పెంచాలి. అన్నింటికంటే ముఖ్యంగా విద్యాచట్టాన్ని పటిష్టపరచడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపాలి.

దేశవ్యాప్తంగా టోల్ వసూళ్లు ప్రారంభం

న్యూఢిల్లీ,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): దేశవ్యాప్తంగా టోల్‌గేట్ల వద్ద టోల్ వసూలు చేయడం సోమవారం నుంచి ప్రారంభమైంది. దేశవ్యాప్త లాక్‌డౌన్‌ను మార్చి 24 నుంచి విధించడంతో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా టోల్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే కేంద్రం నేటి నుంచి కొన్ని సడలింపులు ఇవ్వడంతో తిరిగి టోల్ ట్యాక్స్ వసూలు చేస్తున్నామని అధికారులు ప్రకటించారు. అయితే టోల్ ఉద్యోగులు మాస్కులతో ఉద్యోగానికి హాజరవుతూ తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూస్తున్నామని అధికారులు తెలిపారు.

లక్షణాలు కనిపించని వారే అసలు సమస్య

వారిని గుర్తించడం కష్టంగా మారింది

ఐసీఎంఆర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఆర్ఆర్ గంగాఖేడ్కర్

న్యూఢిల్లీ,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): మనదేశంలో కరోనా బారిన పడిన 80 శాతం మందికి లక్షణాలు కనిపించడం లేదని భారత వైద్య పరిశోధనామండలి (ఐసీఎంఆర్) సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఆర్ఆర్ గంగాఖేడ్కర్ విస్మయం వ్యక్తం చేశారు. లక్షణాలు కనిపించిన వ్యక్తులను పరీక్షించగలం. కానీ లక్షణాలే లేకుండా తిరుగుతున్నవారిని ఎలా పట్టుకోగలమని అన్నారు. ఇదే అతిపెద్ద సమస్య అని డాక్టర్ గంగాఖేడ్కర్ అన్నారు. దేశంలో ఇప్పటిదాకా 17 వేలమందికి పైగా వ్యక్తులకు పాజిటివ్ వచ్చింది. వారిలో 543 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇవి తెలిసిన లెక్కలు. గుట్టుచప్పుడు కాకుండా కరోనాను మోస్తూ అందరికీ అంటించేవారిని పట్టుకోవడం ఎలా అని ఆందోళన వ్యక్తం చేశారు. భారతీయ వైద్యరంగానికి ఇదొక పెనుసవాల్‌గా మారింది. ఢిల్లీలో ఇటీవల 736 మందికి పరీక్షలు జరిపితే అందులో 186 మందికి పాజిటచివ్ వచ్చింది. కానీ వారికి ఆ సంగతే తెలియదు. లక్షణాలు బయటపడ్డవారు ఎవరెవరిని కలిశారు అనేది ఆరాతీస్తూ పోతే ఈ గుంభనపు కేసులు తగులుతున్నాయి. అలాగని దేశ ప్రజలందరికీ కరోనా పరీక్షలు జరపడం అసాధ్యమని ఆయన అన్నారు. అయితే మొత్తంగా వ్యాప్తి తక్కువగా ఉండడం ఆశావహమైన విషయం. మనదేశంలో వైరస్ పరాకాష్ట లేదా పీక్ సమయపు మరణాలు మరీ ఎక్కువగా ఉండకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. మే రెండోవారంలో మనకు ఓ స్పష్టత వస్తుందని చెప్పారు.

రాపిడ్ టెస్టులతోనే కేసుల సంఖ్య తెలుతుంది: కాంగ్రెస్

హైదరాబాద్,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): కరోనా టెస్టుల విషయంలో కేసీఆర్ నియంతలా వ్యవహరిస్తున్నారని పీసీసీ కోశాధికారి గూడూరు నారాయణరెడ్డి విమర్శించారు. అందరికీ టెస్టులు చేసే సామర్థ్యం ప్రభుత్వం దగ్గర లేనప్పుడు.. ప్రైవేట్ డయాగ్నోస్టిక్ సెంటర్లకు ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కరోనా టెస్టుల వెనుక ఆంతర్యమేంటని నారాయణరెడ్డి ప్రశ్నించారు. ఎక్కువ టెస్ట్‌లు చేస్తే కేసులు బయటపడతాయని ప్రభుత్వానికి భయమా అని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అందరికీ రాపిడ్ టెస్టులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే హైకోర్టును ఆశ్రయిస్తామని గూడూరు నార్యాయణరెడ్డి డిమాండ్ చేశారు.

పేదలకు నిత్యావసరాలు పంపిణీ చేసిని ఉత్తమ్

హుజూర్‌నగర్‌లో 200మంది పారిశుద్య సిబ్బందికి అందచేత

సూర్యాపేట,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్‌తో కష్టాల్లో ఉన్న పేదలకు టీపీసీసీ చీఫ్, నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. సోమవారం హుజూర్‌నగర్‌లో దాదాపు 200 మంది పారిశుద్ధ్య కార్మికులకు, అంగన్వాడి కార్యకర్తలు, ఆటో కార్మికులు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. రేషన్ బియ్యం పంపిణీ విషయంలో ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న 12 కేజీల బియ్యంలోనే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 5 కేజీల బియ్యం కూడా ఇస్తున్నారా అని ప్రశ్నించారు. రేషన్ కార్డు లేని వారికి ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గన్ని బ్యాగుల కొరతపై ప్రభుత్వానికి ముందుచూపు లేదని విమర్శించారు. ఉద్యోగులకు కోత లేకుండా జీతం చెల్లించాలని... వలస కూలీలకు, రేషన్ కార్డు లేని వారికి లాక్‌డౌన్ సాయం రూ.1500 అందించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి చేశారు.

మీకు దండం పెట్టి చెబుతున్నాం

-రోడ్లపైకి రావద్దంటూ వేడుకుంటున్న పోలీసులు

జనగామ,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ ప్రమాద స్థాయిలో ఉంది.. మనం సేఫ్‌గా ఉన్నా లాక్‌డౌన్‌ను విజయవంతం చేస్తేనే భవిష్యత్‌లో బాగుంటాం.. లాఠీతో మర్యాదచేసినం, కేసులు పెట్టి హెచ్చరించినం.. రెండు చేతులా దండంపెడుతున్నాం.. దయచేసి రోడ్లపైకి రాకండి అంటూ జనగామ పోలీసులు వేడుకుంటున్న తీరు ప్రజలను మేలుకొలుపుతుంది. జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్కు చెక్‌పోస్టు వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది ద్విచక్రవాహనంపై వస్తున్న వ్యక్తిని ఆపి, దండం పెడుతూ అనవసరంగా బయటకు రావద్దని విజ్ఞప్తి చేసి మాస్క్‌లు లేకుండా తిరగవద్దని సూచించారు.యంత్రాంగం లాక్‌డౌన్‌ను సైతం పకడ్బందీగా అమలు చేస్తున్నది. ఎవరూ బయటకు రావొద్దని, ఇండ్లలోనే ఉండాలని అధికారులు, పోలీసులు సూచిస్తున్నారు. యంత్రాంగం ఎంత మొత్తుకుంటున్నా పలుచోట్ల కొందరు వాహనాలతో అనవసరంగా రోడ్లపైకి వస్తున్నారు. పోలీసులు రావొద్దని కోరుతున్నా.. కొందరు లాక్‌డౌన్ నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపైకి వస్తుండడంతో కఠినంగా వ్యవహరిస్తున్నారు. అనవసరంగా రోడ్లపైకి వస్తున్న వాహనదారులపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తున్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం రాత్రనకా, పగలనకా రోడ్లపైనే ఉండి లాక్‌డౌన్ నిబంధనలు పకడ్బందీగా అమలు చేస్తున్నది. ఇక్కడ వందశాతం లాక్‌డౌన్ అమలు చేస్తున్నా కొందరు అదేపనిగా రావడంతో పోలీసులు దండం పెట్టి చెబుతున్నారు.

దుర్గమ్మ పూనిందంటూ మహిళ హల్‌చల్

కరోనా భయంతో పోలీసులకు ఫిర్యాదు

వరంగల్,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): దుర్గమ్మ పూనిందంటూ ఓ మహిళ హల్‌చల్ చేయడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం – గూడూరు మధ్య బొల్లెపల్లి వద్ద ఓ మహిళ గత రెండు రోజులుగా పంట భూమిలో టెంట్ వేసుకొని పూనకంతో ఊగిపోతోంది. దుర్గమ్మ పూనిందని కొరడాతో వీరంగం సృష్టిస్తోంది. అయితే కరోనా కల్లోలంలో వింత ప్రచారం భయాందోళనకు గురిచేస్తోంది. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి మహిళకు మొక్కులు చెల్లించు కుంటున్నారు. అయితే గత రెండు రోజులుగా మహిళ హల్‌చల్ చేస్తున్నప్పటికీ అధికారులు, పోలీసులు పట్టించుకోని పరిస్థితి నెలకొంది. జనమంతా గుమికూడటంతో వైరస్ వ్యాప్తి చెందుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మన ప్రాణాలు..ప్రజల ప్రాణాలు..మన చేతుల్లోనే..!

హైదరాబాద్, ఏప్రిల్ 20:కరోనాపై పరిస్థితులు ఇంకా కొలిక్కి రావడం లేదు. లాక్‌డౌన్‌తో ప్రపంచ వ్యాప్తంగా కట్టి చేస్తున్నకారణంగా పరిస్థితులు కొంత దారికి వచ్చినట్లు కనిపిస్తున్నా..పలు దేశాల్లో ఇంకా పరిస్థితి తీవ్రంగానే ఉందని కేసులను, మరణాలను బట్టి తెలుసుకోవచ్చు. ఈ క్రమంలో మనదేశంలో మే 3వరకు లాక్‌డౌన్ పొడిగించగా, తెలంగాణ సర్కార్ దానిని 7వరకు పొడిగించింది. ఇదంతా కూడా ప్రజల సంక్షేమం, వారి ప్రాణాలను దృష్టిలో పెట్టు కుని తీసుకున్నదే. కరోనా చైన్‌ను తెంపడమే దీని లక్ష్యం. చైన్ తెగితే తప్ప కరోనా కట్టడి కాదు. లేకుంటే మహమ్మారి విజృంభిస్తుంది. ఇది ప్రజలకు అనేక రకాలుగా ప్రచారాల ద్వారా తెలియ చేస్తున్నారు. కంటైన్ మెంట్ సృష్టించి ప్రజలను కట్టడి చేయడం కూడా వ్యాప్తించకుండ ఆనిరోధించడమే.ప్రజలు వ్యాధి తీవ్రతను నిర్లక్ష్యం చేస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. వ్యాధిబారిన పడి చనిపోతే కుక్కచావు తప్పదు. మున్సిపల్ ఉద్యోగులు దిక్కులనేని శవాన్ని తరలించినట్లు తీసుకుని పోతారు. బంధువులు కూడా శవాన్ని చూడడానికి రానీయరు. చేఊడడానికి రావలాన్నధైర్యం కూడా చేయరు. అందుకే ఈ దశలో ప్రజలు మరో పక్షం రోజుల పాటు ప్రతీక్షలోనే ఉండడం మంచిది. ఇకపోతే కరోనా వైరస్ బారిన పడి కోలుకున్న వారికి మళ్లీ కరోనా వైరస్ సోకినట్లు అక్కడక్కడా వార్తలు వెలువడుతున్నాయి. దక్షిణ కొరియా, చైనాల్లో జరిగిన ఘటనలు దీనికి నిదర్శనం. అయితే అది ఎంతవరకు నిజమన్నది తెలియక ప్రజలు గందరగోళంలో పడుతున్నారు. దీనికి ఏం సమాధానం చెప్పాలో తెలియక వైద్యులు ఇంతకాలం మౌనంగా ఉండిపోయారు. ఈ విషయంలో మొదటిసారి ప్రపంచ ఆరోగ్య సంస్థనే నోరు విప్పింది. ప్రపంచంలోని పలు దేశాల్లో ఇంతవరకు జరిపిన యాంటీ బాడీస్ పరీక్షల్లో ఎక్కడ కూడా తమ రోగనిరోధక శక్తి కారణంగా కరోనా వైరస్ బారిన పడి కోలుకున్నట్లు ఆధారాలు లభించలేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ సీనియర్ ఎపిడిమాలాజిస్ట్‌లు తెలిపారు. అందుకని ఒకసారి వైరస్ బారిన పడి కోలుకున్న వారు మళ్లీ వైరస్ బారిన పడరన్న గ్యారంటీ లేదని వారు చెప్పారు. అంటే ఎంత జాగ్రత్తలు తీసుకున్నా దాని నుంచి పూర్తిగా కోలుకుంటామన్న గ్యారెంటీ లేదు. అందువల్ల ప్రతి ఒక్కరూ కరోనా వైరస్ బారిన పడకుండా స్వీయ నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఇది మొత్తంగా చైన్ నుంచి తెగిపోతే తప్ప మనకు పీడవిరగడ అయినట్లు కాదు. బ్రిటిష్ ప్రభుత్వం దాదాపు 35 లక్షల రక్తం నమూనాల్లో యాంటీ బాడీస్ స్థాయిని పరీక్షించింది. వాటిలో కరోన బారిన పడి కోలుకున్న వారి రక్తం నమూనాలను కూడా సేకరించింది.అలా కోలుకున్న వారిలో యాంటీ బాడీస్ ఎక్కువ ఉన్న దాఖలాలు కనిపించలేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవలే వెల్లడించింది. యాంటీ బాడీస్ ఎక్కువ ఉంటే కచ్చితంగా కరోనా వైరస్ బారిన పడి కచ్చితంగా కోలు కుంటారని కూడా చెప్పలేమని తెలిపారు. పలు దేశాల నుంచి సేకరించిన రక్తం నమూనాలను పరిశీలించి నప్పుడు కూడా ఇదే విషయం ధ్రువపడిందని ఆరోగ్య సంస్థ సీనియర్ ఎపిడమాలజిస్టులు అన్నారు. ఈ కారణంగా ఒక్కసారి కరోనా బారినపడి కోలుకున్న వారు మళ్లీ ఆ మహమ్మారి బారిన పడరని కూడా చెప్పలేమని చెప్పారు. అందుకే ఈ చైన్‌ను తెంచడం ద్వారా వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు, మానవాళిపై ప్రతాపం చూపుతున్న కరోనా వైరస్‌ను కట్టడి చేసేందుకు ప్రపంచ దేశాల అధినేతలు తీవ్రంగా శ్రమిస్తున్నారు. లాక్‌డౌన్, సామాజిక దూరం, హైడ్రాక్సీ క్లోరోక్విన్ వంటి అస్త్రాలతో వైరస్ వ్యాప్తిని నియంత్రిస్తున్నారు. అయినా ఓవైపు కరోనా కేసులు సంఖ్య పెరుగుతున్నా.. మరోవైపు వైరస్ బారినపడిన చాలామంది కోలుకుంటున్నారు. అయితే కరోనా కోరలు నుంచి పూర్తిగా కోలుకున్న వారికి వైరస్ మళ్లీ తిరగబడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. దక్షిణ కొరియాలో కరోనా నుంచి పూర్తిగా కోలుకున్న రెండు శాతం మంది బాధితులకు మరోసారి కరోనా పాజిటివ్‌గా తేలడం తీవ్ర కలవరానికి గురిచేస్తోంది. వైరస్‌ను కొంత మేర నియంత్రించామని ఊరట చెందుతున్న వేళ మళ్లీ తిరగబడటం కలకలం రేపుతోంది. దక్షిణ కొరియా వైద్యశాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. వైరస్ వ్యాప్తి మొదలై నప్పటి నుంచి ఇప్పటి వరకు 7829మంది కోలుకున్నారు. అయితే వీరిలో చాలా మందికి తాజాగా లక్షణాలు కనిపించడంతో మరోసారి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ క్రమంలో వారిలో 163 మందికిపైగా కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో వారితో పాటు మరో 300 మందిని క్వారెంటైన్‌కు తరలించారు. ఇక దీనిపై వైద్యులు స్పందిస్తూ వైరస్ నుంచి కోలుకున్న వారికి మళ్లీ పాజిటివ్‌గా తేలడం అసాధ్యమని తెలుపు తుండగా.. తాజా కేసులపై ఆ దేశ వైద్య విభాగం ఆరా తీస్తోంది. మొత్తంగా వ్యాధిన బారిన పడడం.. కోలుకోవడం..మళ్లీ వైరస్ లక్షణాలు కనిపించడం వంటి వ్యవహారాలు చూస్తుంటే దీనికి మందు లేదన్నది మరోమారు రుజువయ్యింది. అందువల్ల వైరస్ మన దరిచేరకుండానే జాగ్రత్తలు తీసుకోవాలి. సడలింపులు కావాలని, మనకు స్వేచ్ఛ కావాలని, మందు దొరకడం లేదని, కూరగాయలు, నిత్యాసవరాల పేరుతో వీధుల్లో పడితే ప్రమాదం తీ÷–వరస్తాయికి చేరుకుంటుంది. ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలను, విజ్ఞప్తులను గమనించి మరో పక్షం రోజులు ప్రజలంతా కఠిన దీక్ష తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇంటికే పరిమితం కావాలి. సామాజిక దూరం పాటించాలి. బయటకు రావద్దు. అదేపనిగా పుడ్డు పేరుతో తిరగరాదు. ఏదో కారణంతో వీధుల్లో పడి ఎవరినుంచో వైరస్‌ను ఆహ్వానించి కోరి ప్రమాదాన్ని తెచ్చుకోవద్దు. భారీ మూల్యం చెల్లిద్దామా.. లేక గప్‌చిప్‌గా ఇంట్ఓ ఉండి భవిష్యత్ కోసం ఎదురు చూద్దామా అన్నది మన చేతుల్లో ఉంది.

వూహాన్ ల్యాబ్‌పై అధ్యయనం చేస్తాం

వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నంలో అగ్రరాజ్యం

మరోమారు ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

వాషింగ్టన్,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న కరోనా వైరస్ వ్యాప్తిలో చైనా హస్తం ఉందని తేలితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తాజాగా మరోమారు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపేందుకు ఓ నిపుణుల బృందాన్ని చైనాకు పంపేందుకు అమెరికా యోచిస్తోందని తెలిపారు. తద్వారా వాస్తవాలేంటో తెలుసుకుంటామని వ్యాఖ్యానించారు. వైరస్ వ్యాప్తి విషయంలో చైనా ప్రపంచాన్ని హెచ్చరించడంలో విఫలమైందని అమెరికా సహా మరికొన్ని దేశాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అలాగే వైరస్ పుట్టుకపై ప్రపంచవ్యాప్తంగా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. అమెరికాలో ఇప్పటి వరకు 7,70,564 మందికి వైరస్ సోకగా.. వీరిలో 41,114 మంది మరణించారు.ఇప్పటికే చైనా వైరాలజీ ల్యాబ్ నుంచి వైరస్ ఉత్పత్తి అయ్యిందిన అమెరికా ఆరోపిస్తున్నది. ఈ నేపథ్యంలో ట్రంప్ ఈ విషయంలో గట్టిగానే మాట్లాడుతున్నారు. చైనాలోకి వస్తామని చాలా కాలం క్రితమే మేం వారిని కోరాం. మమ్మల్ని వారు ఆహ్వానించనప్పటికీ.. మేం వెళ్లాలనే అనుకుంటున్నాం. అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవాలనుకుంటున్నాం. వాణిజ్య ఒప్పందం వరకు పరిస్థితులు సుహృద్భావంగానే ఉన్నాయి. కానీ, ఒక్కసారిగా ఈ వైరస్ వెలుగులోకి రావడం మమ్మల్ని తీవ్ర నిరాశకు గురిచేస్తున్నాయని ట్రంప్ వ్యాఖ్యానించారు. కరోనాతో అతలాకుతలమవుతున్న అమెరికా ఆ వైరస్ పుట్టుకపై సమగ్ర విచారణ చేపట్టడానికి సన్నద్ధమైంది. చైనా లోని వూహాన్ వైరాలజీ ల్యాబ్ నుంచి ఈ వైరస్ ప్రమాదవశాత్తూ బయటకి వచ్చి ఉండడానికే అవకాశాలు ఉన్నాయంటూ అమెరికా మీడియా కథనాలు ప్రచురిసోంది. ఆ కథనాల్లో లేవనెత్తిన పలు సందేహాలకు సమాధానాలు రాబట్టడానికి సమగ్ర దర్యాప్తు చేపడతామని అధ్యక్షుడు ప్రకటించారు. కరోనా వైరస్ ఒకానొక రకమైన గబ్బిలం నుంచి సోకిందని చైనా ప్రభుత్వం చెబుతోంది. అయితే అలాంటి గబ్బిలాలు ఆ ప్రాంతంలో లేవని వూహాన్ వెట్ మార్కెట్లో గబ్బిలం మాంసం విక్రయాలు జరగలేదంటూ ఫాక్స్ న్యూస్ చానల్ ఒక కథనాన్ని ప్రసారం చేసింది. చైనా సర్కార్ చెబుతున్న గబ్బిలాలు వూహాన్‌కి 64 కి.మీ. దూరంలో ఉన్నాయంటూ తాను రూపొందించిన నివేదికలో వెల్లడించింది. అంతే కాదు కరోనా వైరస్ సోకిన మొట్టమొదటి పేషెంట్ జీరో వైరాలజీ ల్యాబ్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్నారని ఆ వ్యక్తి ద్వారానే కరోనా సోకిందని చెబుతోంది. వూహాన్‌లో వైరాలజీ ల్యాబొరే టరీకి భద్రతా ఏర్పాట్లు తగినంత స్థాయిలో లేవని, అందుకే ఏదైనా జరిగి ఉండవచ్చునని అనుమానాలు వ్యక్తం చేస్తూ వాషింగ్టన్ పోస్టు తన కథనంలో రాసుకొచ్చింది. చైనాలో అమెరికా దౌత్యవేత్తలు అందించిన సమాచారం ప్రకారం 2018లో అమెరికాకు చెందిన శాస్త్రవేత్తలు పలుమార్లు వూహాన్‌లో వైరాలజీ ల్యాబ్‌ను సందర్శించారు. అక్కడ సరైన భద్రత ఏర్పాట్లు లేవని, గబ్బిలాల్లో వైరస్‌కు సంబంధించి అక్కడ జరుగుతున్న పరిశోధనల సమయంలో సార్స్ వంటి వైరస్‌లు బయటకు లీకయ్యే అవకాశాలు ఉన్నాయని రెండేళ్ల క్రితమే అమెరికా ప్రభుత్వాన్ని శాస్త్రవేత్తలు హెచ్చరించినట్టుగా తన కథనంలో పేర్కొంది. వూహాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (డబ్ల్యూఐవీ) ఆసియాలోనే అతి పెద్ద వైరాలజీ ల్యాబ్. అందులో 1,500 రకాల వైరస్‌లపై పరిశోధనలు సాగుతున్నాయి. వైరస్‌ల తీవ్రత అనుగుణంగా పీ1 నుంచి పీ4 వరకు ల్యాబ్‌లలో పరిశోధనలు చేస్తారు. తక్కువ హానికర వైరస్‌లను పీ1లో చేస్తే ఎబోలా వంటి అత్యంత ప్రమాదకరమైన వైరస్‌లపై పీ4 ల్యాబొరేటరీలో చేస్తారు. ఈ పీ4 ల్యాబొరేటరీని 4.2 కోట్ల డాలర్ల వ్యయంతో 2015లో నిర్మించారు. 2018 నుంచి పని చేయడం ప్రారంభించింది. గబ్బిలం నుంచి సంక్రమించే వైరస్‌లపై ఇక్కడ పరిశోధనలు నిర్వహిస్తున్నట్టుగా తెలుస్తోంది. వూహాన్ శివార్లలో ఉండే ఈ ల్యాబ్‌కి సమీపంలో వెట్ మార్కెట్ ఉంది. ఈ ల్యాబ్‌లో పనిచేయాలంటే సమర్థవంతులైన టెక్నీషియన్లు ఉండాలి. అయితే ఈ ల్యాబ్‌లో నిపుణుల కొరత ఉందన్న విమర్శలు ఉన్నాయి. అందుకే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని అమెరికా గతంలో సూచించింది. అయితే వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్ఓ) వంటి సంస్థలు ఆ ల్యాబ్‌లో పటిష్టమైన భద్రత ఉందని, అందులోంచి వైరస్ లీకయ్యే అవకాశం లేదని కచ్చితంగా చెబుతున్నాయి.

కొహెడకు తరలనున్న గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్

హైదరాబాద్: కొహెడలో పండ్ల మార్కెట్ ఏర్పాట్లను ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి పరిశీలించారు. గడ్డిఅన్నారం పండ్లమార్కెట్ నగరం మధ్యలో ఉండటం, రోజురోజుకు ట్రాఫిక్ పెరుగుతుండటంతో దాన్ని కొహెడకు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందేంతో విజయవాడ జాతీయ రహదారిలో, ఔటర్ రింగ్‌రోడ్డు సమీపంలో ఉన్న కొహెడలో మార్కెట్‌కు అవసరమైన భూమిని కేటాయించడంతోపాటు, అవసరమైన మౌలికసదుపాయాలను ఏర్పాటు చేసింది. ఈనెల 27న కొహెడలో మామిడి, బత్తాయి మార్కెట్ ప్రారంభించనున్నారు.

నిజామాబాద్‌లో పక్కాగా లాక్‌డౌన్ అమలు

రోడ్డెక్కుతున్న వారిపై కఠిన ఆంక్షలు

2996 వాహనాలను సీజ్ చేసినట్టు వెల్లడించిన కమిషనర్ కార్తికేయ

నిజామాబాద్,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ నాటి నుంచి నేటి వరకు నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 2996 వాహనాలను సీజ్ చేసినట్టు పోలీస్ కమిషనర్

అగ్రరాజ్యంలో ఆగన కరోనా మరణాలు

సంఖ్యలో అగ్రస్థానంలో నిలిచిన అమెరికా
కట్టడి చర్యలు ఫలితాలు ఇస్తున్నాయన్న ట్రంప్

వాషింగ్టన్,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): అగ్రరాజ్యంలో కరోనా మరణాలు 40 వేలు దాటగా... 7,64,000ల మంది అంట వ్యాధి బారిన పడ్డారు. ఇదిలా ఉండగా.. అమెరికా కోవిడ్ వ్యాప్తికి కేంద్ర స్థానంగా భావిస్తున్న న్యూయార్క్‌లో దాదాపు 17 వేల మంది మృత్యువాత పడగా... 2,42,000 మందికి కరోనా సోకింది. అయితే గత వారం రోజులుగా అక్కడ కరోనా కేసుల సంఖ్యలో 50 శాతం తగ్గుదల నమోదైందని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అదే విధంగా సీటెల్, డెట్రాయిట్, న్యూ ఓర్లాండ్స్, ఇండియానా పోలిస్, హ్యూస్టన్ తదితర ప్రాంతాల్లోనూ కరోనా నెమ్మదించినట్లు సమాచారం. ప్రాణాంతక కరోనా వైరస్ నిర్దారణ పరీక్షల్లో అన్ని దేశాల కంటే అమెరికా ముందు ఉన్నదని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఆదివారం నాటికి దేశవ్యాప్తంగా 4.18 మిలియన్ మందికి కరోనా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. తద్వారా కరోనాపై

పోరులో తాము ప్రపంచ రికార్డు నెలకొల్పామని పేర్కొన్నారు. ఈ మేరకు శ్వేతసౌధంలో విలేకరులతో మాట్లాడిన ట్రంప్...ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్‌డం, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్, భారత్, ఆస్ట్రియా, ఆస్ట్రేలియా, స్వీడన్, కెనడా తదితర వది దేశాలతో పోలిస్తే అమెరికాలోనే అత్యధిక మందికి కోవిడ్-19 పరీక్షలు నిర్వహించాం. ఇలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని ఉండకపోతే ఇప్పటికే లక్షలాది మంది మరణించేవారు. మహమ్మారిపై పోరులో మేము ఎంతో గొప్పగా కృషి చేస్తున్నాం. దూకుడుగా వ్యవహరి స్తున్న తీరు సత్ఫలితాలను ఇస్తుందని భావిస్తున్నాం. ఈ పోరాటంలో మాకు అండగా నిలుస్తున్న అమెరికా పౌరులకు ధన్యవాదాలని పేర్కొన్నారు. ఇక ఈ పరిణామాలపై హర్షం వ్యక్తం చేసిన ట్రంప్... చాలా అద్భుతమైన విషయం ఇది. కరోనా కేసుల గ్రాఫ్ తగ్గుదల ఎంతో అందంగా కనిపిస్తోంది. అమెరికాలో లక్ష కోవిడ్ మరణాలు సంభవిస్తాయని అంచనా వేశాం. అయితే ఇప్పుడు 60 వేల మార్కు వద్ద ఆగిపోతా మనే నమ్మకం ఉంది. ఇది ఫ్లూ లాంటిదే. మనమంతా జాగ్రత్తగా ఉండాలి. మనం దేన్నీ మూసివేయబోవడం లేదు. అయితే అందంగా... పద్ధతి ప్రకారం అన్ని పనులు చేసుకుందాం అని పిలుపు నిచ్చారు. అదే విధంగా కరోనాపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని తన పాలనా యంత్రాంగంపై ప్రశంసలు కురిపించిన ట్రంప్.. ఒకరిద్దరు విమర్శించే వాళ్లు ఉంటారు. మనం ఎంతగా కష్టపడినా వారిని సంతృప్తిపరచలేం. కరోనాను తరిమికొట్టిన తర్వాత కూడా ఏదో ఒక అంశంలో వారు మనపై బురదజల్లాలని చూస్తారంటూ ప్రతిపక్షంపై విరుచుకుపడ్డారు. ఇక ఇటలీ, స్పెయిన్ వంటి దేశాలు నిర్లక్ష్యంగా వ్యవహరించినందు వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని... ఇందుకు ఆ దేశాలు భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ట్రంప్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

పేదలకు ఉచితంగా ఆహారధాన్యాల పంపిణీ జరగాలి

కేంద్రానికి సూచిస్తున్న సిపిఎం నేతలు
తాజాగా కేంద్రమంత్రి బృందాకారత్ లేఖ

న్యూఢిల్లీ,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) గోదాముల్లో నిల్వ ఉన్న ఆహార ధాన్యాలు మగ్గిపోకుండా ఈ కష్టకాలంలో ప్రజాపంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా అవసరమైన ప్రజలందరికీ ఉచితంగా పంపిణీ చేయాలని సిపిఎం డొఇమాండ్ చేస్తోంది. ఇప్పటికే పార్టీ నేతలు ఈ విసయాన్ని కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లారు. ధాన్యుల ముక్కిపోకుండా పేదల ఆకలి తీర్చాలని ఇప్పటికే పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరీ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ కష్టకాలంలో ఆహారధాన్యలను నద్వినియోగం చేయాలన్నారు. తాజాగా సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార శాఖ మంత్రి రామ్ విలాస్ పాశ్వాన్‌కు లేఖ రాశారు. ప్రధానంగా పిడిఎస్ పంపిణీకి అవసరమైన ఆధార్, రేషన్‌కార్డులు వంటివి వలస కార్మికులకు ఉండవని, ప్రస్తుత పరిస్థితుల్లో ఆ నిబంధనలను మినహాయించి వారందరికీ ఉచితంగా ఆహార ధాన్యాలు అందించాలని కోరారు. కార్మికవర్గంపై లాక్‌డౌన్ ప్రభావం అధికంగా పడిందని, లాక్‌డౌన్ సమయంలో, తరువాతి కాలంలో ప్రభుత్వం చేపట్టే చర్యలు వారి సమస్యలపై దృష్టి పెట్టేవిధంగా ఉండాలని డిమాండ్ చేశారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న నేపథ్యంలో సహాయక చర్యల నిమిత్తం స్వచ్ఛంద సంస్థలు (ఎన్‌జిఒలు) ఇ-వేలంలో పాల్గొనకుండానే నేరుగా ఎఫ్‌సిఐ నుంచి ఒక ఫిక్స్‌డ్ రేటుకు బియ్యం, గోధుమలను కొనుగోలు చేసేందుకు అనుమతినిస్తూ ఆహార మంత్రిత్వశాఖ విధానాలు రూపొందించిందని గుర్తు చేశారు. ఈ మేరకు ఏప్రిల్ 8న పిఐబి జారీ చేసిన సమాచారంలో ఎన్‌జిఒలకు బియ్యాన్ని, గోధుమలను బహిరంగ మార్కెట్ విక్రయ పథకం (ఒఎంఎస్ఎస్) ధరలకు విక్రయించనున్నట్లు పేర్కొనడంపై బృందాకరత్ అభ్యంతరం తెలిపారు. కేంద్రం ప్రకటించిన ధరలు ఓపెన్ మార్కెట్లలో కన్నా అధికంగా ఉన్నాయని, ఈ విషయం మంత్రిత్వ శాఖలో ఉన్న హోల్ సేల్ ధరల గణాంకాలను చూస్తే అర్థమవుతుందని అన్నారు. ప్రభుత్వ గోదాముల్లో ఏప్రిల్ 7వ తేదీ నాటికి 54.2 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల నిల్వలు ఉన్నాయని, ఈ అధిక నిల్వలను వాణిజ్య పరమైన ప్రయోజనాల కోసం ఇ-వేలం పద్ధతిలో విక్రయించడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. గోదాముల్లో మూలుగుతున్న ఆహార ధాన్యాల నిల్వలు మగ్గిపోయి చెడి పోతున్నాయని, వెంటనే వాటిని పంపిణీ చేసి రానున్న రబీ సీజన్‌కు సంబంధించి గోధుమ ఉత్పత్తికి గౌడోన్లలో ఖాళీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపశమనం పేరిట స్టాక్‌ను ఖాళీ చేసేందుకు ఎన్‌జిఓ సంస్థలను అధిక ధరలకు విక్రయించాలనుకోవడం ఆశ్చర్యకరంగా ఉందని, ఇది అనైతికమని కూడా బృందాకరత్ లేఖలో పేర్కొన్నారు. ఆహార ధాన్యాలను ప్రజలకు అందించడం ప్రభుత్వ బాధ్యత అని, కరోనా నేపథ్యంలో ఉపాధి లేక ఆదాయం లేకుండా పోయిన కోట్లాది కుటుంబాలకు ధాన్యాలను ఉచితంగా పంపిణీ చేయాలని బృందాకరత్ డిమాండ్ చేశారు. ఈ ఉపశమన పక్రియల్లో స్వచ్ఛంద సంస్థలు, దాతృత్వ సంస్థలను భాగస్వామ్యం కల్పించాలని కేంద్రం అనుకుంటే నిల్వలను లాభాలకు అమ్ముకోవాలని అనుకోదని అన్నారు.

తగ్గుతున్న బంగారం ధరలు

పూర్తిగా నిలిచిపోయిన క్రయవిక్రయాలు
అంతర్జాతీయంగా దిగుమతులు లేకపోవడమే కారణం
అక్షయతృతీయపై వ్యాపారుల్లో ఆశలు

ముంబై,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): ప్రపంచ వ్యాప్తంగా లాక్‌డౌన్ వేళ బంగారం దిగుమతులు పూర్తిగా ఆగిపోయాయి. దీంతో దేశీయంగా అమ్మకాలు లేకుండ ఆపోయాయి. అలాగే వ్యాపారాలు కూడా నిలిచి పోయాయి. అయినా బంగారం దరలు మాత్రం అందకుండా చేయడంలో వ్యాపారులు ముందజంలో ఉన్నారు. ఇకపోతే పూర్తిగా కొనుగోళ్లు లేకపోవడం, పెళ్లిళ్లు కూడా నిలిచిపోవడంతో బంగారం, వెండి క్రయవిక్రయాలు ఆగిపోయాయి. అక్షయ తృతీయ సమీపిస్తున్న తరుణంలో గతవారం భయపెట్టిన బంగారం ధరలు దిగి వస్తూ కొనుగోలుదారులను ఊరిస్తున్నాయి.

గత రెండుసెషన్లుగా దిగి వచ్చిన పుత్తడి ధర ప్రస్తుతం ఎంసీఎక్స్‌లో అరశాతం క్షీణించిరూ.45,500 వద్ద ట్రేడవుతోంది. మునుపటి సెషన్‌లో గోల్డ్ రేట్ 10 గ్రాములు రూ.1600 తగ్గింది. సోమవారం కూడా ధర దిగి వచ్చింది. డెరివేటివ్ మార్కెట్లో గత శుక్రవారం రికార్డ్ స్థాయిలో రూ.47327కు చేరింది. అయితే వెండి ధర మాత్రం స్వల్పంగా పుంజుకుంది. మే ఫ్యూచర్స్‌లో కిలో వెండి ధర 0.3శాతం పెరిగి రూ.42,940కు చేరింది. ఆల్ టైమ్ గరిష్టం వద్ద ఎంసీఎక్స్‌లో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపారని బులియన్ వర్తకులు తెలిపారు. గత వారం రికార్డ్ స్థాయి గరిష్టానికి చేరిన బంగారం ధరలు ప్రస్తుతం కాస్త తగ్గింది.

ముఖ్యంగా ఈ ఏడాది అక్షయ తృతీయ ఏప్రిల్ 26న జరుపుకోనున్న తరుణంలో గత రెండు రోజుల్లో పసిడి ధర రూ.1800 తగ్గింది. వెండి ధర మాత్రం సోమవారం స్వల్పంగా పెరిగింది. మరోవైపు ఈ ఆర్థిక సంవత్సరంలో 2020-21 సిరీస్ గోల్డ్ బాండ్స్ సబ్‌స్క్రిప్షన్ ఇవాల్టి నుంచి ప్రారంభమైంది. సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ కింద గోల్డ్ బాండ్ గ్రాము ధరను రూ.4639 గా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఇష్యూ ఈనెల 24తో ముగిస్తుంది. ఏప్రిల్ 28న బాండ్లను జారీ చేయనున్నారు. కరోనా వైరస్ కారణంగా లాక్‌డౌన్ ఉన్నప్పటికీ అక్షయ తృతీయ నాడు బంగారం అమ్మకాలు జరపాలని ప్రముఖ బంగారం దుకాణ సంస్థలు నిర్ణయించాయి.

టాటా గ్రూప్ తనిష్క్ జ్యూయలరీ ఏప్రిల్ 18 నుంచి 27 వరకు కస్టమర్లు తమ వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ బంగారాన్ని కొనుగోలు చేయొచ్చని తెలిపింది. ఈ మేరకు తమ సిబ్బంది వీడియో కాల్, ఆన్ లైన్ ఛాటింగ్ ద్వారా కొనుగోలు చేయొచ్చని, లాక్ డౌన్ ఎత్తివేత అనంతరం వినియోగదారులు సంబంధిత నగలను పొందవచ్చని ఓ ప్రకటనలో పేర్కొంది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు దిగిరావడంతో దేశీయ మార్కెట్లో కూడా ఇదే ట్రెండ్ కొనసాగుతోందని ఇండస్ట్రీ వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయ మార్కెట్ విషయానికి వస్తే ఇవాళ బంగారం ధర తగ్గడంతో వారం రోజుల కనిష్ట స్థాయికి పడిపోయింది. లాక్‌డౌన్ తర్వాత ఆర్థిక వ్యవస్థ తిరిగి గాడినపడే అవకాశముందని ఇన్వెస్టర్లు ధీమాతో ఉన్నారు. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ధర అరశాతం తగ్గి 1675.92 డాలర్లకు చేరింది. గత సెషన్‌లో కూడా గోల్డ్ రేట్ 2శాతం దిగివచ్చింది. వెండి ధర కూడా 0.3శాతం తగ్గి 15.08 డాలర్లకు తగ్గింది. ఇతర విలువైన మెటల్స్ విషయానికి వస్తే ఎ÷-లాటినమ్ 0.9 శాతం తగ్గి 768.12 డాలర్లకు చేరింది. మరోవైపు కరోనా వైరస్ ఉధృతికి ఇంకా అడ్డుకట్ట పడకపోవడంతో లాక్ డౌన్ గడువు మే 3వ తేదీ వరకూ పొడిగించిన సంగతి తెలిసిందే.

కరోనా నుంచి మరోపదిమందికి విముక్తి

చికిత్సతో పూర్తిగా కోలుకుని ఇంటికి
వీడ్కోలు పలికిన సిద్దార్థ మెడికల్ సిబ్బంది

విజయవాడ,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): కరోనా సోకి చికిత్స పొందిన వారు ఏకంగా పది మంది బతికి బయటపడ్డారు. ఇప్పుడు వారు పూర్తిగా కోలుకున్నారు. 17 రోజుల పాటు చిన్న ఆవుటుపల్లిలోని పిన్నమనేని సిద్దార్థ కోవిడ్ ఆస్పత్రిలో చికిత్స పొంది.. పూర్తిగా కోలుకుని ఆదివారం రాత్రి డిశ్చార్జి అయ్యారు. రెండు సార్లు నిర్వహించిన పరీక్షల్లో నెగిటివ్ రావడంతో వారిని డిశ్చార్జ్ చేశారు. పిన్నమనేని సిద్దార్థ కోవిడ్ ఆస్పత్రి వైద్య అధికారులు, సిబ్బంది హర్షధ్వానాలతో బాధితులకు వీడ్కోలు పలికారు.కాగా ఇప్పటి వరకూ జిల్లాలో 75 పాజిటివ్ కేసులు నమోదుకాగా, వారిలో ఇప్పటికే ఐదుగురు డిశ్చార్జి అయ్యారు. ఇప్పుడు మరో పది మంది డిశ్చార్జి అవుతుండగా, ఐదుగురు మృతి చెందారు. ఇంకా మరో 55 మంది విజయవాడ ప్రభుత్వాస్పత్రి, పిన్నమనేని సిద్దార్థ ఆస్పత్రిల్లో చికిత్స పొందుతున్నారు. కరోనా వ్యాప్తి ఆందోళన కలిగిస్తోన్న ప్రస్తుత తరుణంలో జిల్లాలో 10 మంది వైరస్‌ను జయించడం కొంత ఊరటనిచ్చింది. ప్రభుత్వం ప్రోత్సాహం, వైద్యుల కృషితో తాము కరోనాపై విజయం సాధించామని బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. రోనాపై విజయం సాధించిన వారిలో జగ్గయ్యపేటకు ఇద్దరు వ్యక్తులు(31),(34), నూజివీడుకు చెందిన ఓ యువకుడు(21), విజయవాడలోని సింగ్‌నగర్‌కు చెందిన వ్యక్తి(47), కేదరేశ్వరపేటకు చెందిన వ్యక్తి (41), లబ్బీపేటకు చెందిన మరో వ్యక్తి (40), విద్యాధరపురం కుమ్మరపాలెం సెంటర్‌కు చెందిన ఇద్దరు చిన్నారులు, మరో ఇద్దరు యువకులు(33), (28) ఉన్నారు. వీరందరూ ఈ నెల 2న కరోనా పరీక్షల్లో పాజిటివ్ రాగా, అప్పటి నుంచి ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నారు. వారికి నాణ్యమైన వైద్యంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారం అందించడంతో కరోనాపై విజయం సాధించగలిగారు. వారికి రెండు పర్యాయాలు పరీక్షలు జరపగా నెగిటివ్ రావడంతో ఆదివారం డిశ్చార్జి చేశారు. కరోనా పాజిటివ్ వచ్చిన వారికి మెరుగైన వైద్యం అందించిన వైద్యులు, వైద్య సిబ్బందికి కరోనా ప్రత్యేక అధికారి సిద్దార్థ జైన్, జిల్లా కలెక్టర్ ఏఎండీ ఇంతియాజ్ అభినందనలు తెలిపారు. ఈ విపత్కర సమయంలో రోగులకు మెరుగైన వైద్యం అందించి వారిలో మనోస్థైర్యం పెంచేందుకు కృషి చేయడం అభినందనీయమన్నారు. కరోనాను జయించి ఆరోగ్యంగా డిశ్చార్జి అవుతున్న వారికి కూడా వారు అభినందనలు తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బీఎన్ చందర్, మెడికల్ హెడ్ డాక్టర్ జి. ఈశ్వరప్రసాద్, ప్రొఫెసర్ ఆంజనేయ ప్రసాద్, పల్మనాలజిస్ట్ డాక్టర్ భానురేఖ తదితరులు ఉన్నారు.పూర్తిగా కోలుకున్నారు. ఆస్పత్రి లో ఈ నెల 2న పది మంది పాజిటివ్ రోగులు చేరారు. ఇప్పుడు వారందరూ పూర్తిగా కోలుకున్నారు. తొలుత 14 రోజుల చికిత్స అనంతరం పరీక్ష చేయగా నెగిటివ్ వచ్చింది, మరలా 16వరోజు పరీక్ష చేయగా నెగిటివ్ రావడంతో ఇప్పుడు వారందరినీ డిశ్చార్జి చేస్తున్నాం. ఆస్పత్రికి వచ్చిన వారినందరికీ మెరుగైన చికిత్స అందించి పూర్తిగా కోలుకున్న తర్వాతే ఇంటికి పంపుతున్నాం.

సామాజిక దూరం పాటిస్తూ ఉపాధి పనులు

పుదుచ్చేరి, ఏప్రిల్ 20: కేంద్రప్రభుత్వం లాక్ డౌన్ ను మే 3 వరకు పొడిగించిన తర్వాత వ్యవసాయం, అనుబంధ రంగాలకు సడలింపు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉపాధి హామీ పనులు ప్రారంభమయ్యాయి. మాస్కులు ధరించి, సామాజిక దూరాన్ని పాటిస్తూ ప్రజలు ఉపాధి పనులు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలు, సూచనలు పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

'మరణాలు పెరిగితే శవ రాజకీయాలు చేయొచ్చని ఆరాటం'

అమరావతి, ఏప్రిల్ 20: ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణపై వైసీపీ ఎంపీ విజయ సాయిరెడ్డి ధ్వజమెత్తారు. కచ్చితంగా కన్నా టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు అమ్ముడు పోయారని మరోసారి ఆరోపించారు. ఇవాళ ట్విటర్ వేదికగా విజయ సాయిరెడ్డి మరోసారి స్పందించారు.

'దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇమేజి పెరిగినా రాష్ట్రంలో ఆ పార్టీ ఎదగక పోవడానికి బాబుకు అమ్ముడు పోయిన కన్నాలాంటి వారే కారణం. బాబు ప్యాకేజి ఆఫర్ ఎలాగుంటుందంటే రాజకీయంగా అవసాన దశలో ఉన్నవారినీ లేపి కూర్చోపెడుతుంది. మొదటి నుంచి బీజేపీలో ఉన్న వారు కన్నాలాంటి జంబూకాలను వదిలించుకోవాలి.'అని విజయ సాయిరెడ్డి సూచించారు.

'నిన్నటి వరకు ట్వీట్లు చేయడం లేదు. కోవిడ్ కేసుల సంఖ్యను దాచిపెడుతున్నారని ఏడ్చిన వ్యక్తి, ఇప్పుడు ఎవరినడిగి దక్షిణ కొరియా నుంచి టెస్ట్ కిట్లు కొన్నారని సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు. ప్రజల ప్రాణాలు రక్షించడానికి ప్రభుత్వం ఏ పని చేయకూడదు. మరణాలు పెరిగితే శవ రాజకీయాలు చేయొచ్చని ఆరాటం.' అని విమర్శించారు.

యూపి సిఎం యోగికి పితృవియోగం

-లాక్‌డౌన్‌తో అంత్యక్రియలకు దూరంగా ఆదిత్యనాథ్

లక్నో,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇంట్లో విషాదం నెలకొంది. ఆయన తండ్రి ఆనంద్ సింగ్ భిష్ట్ సోమవారం ఉదయం కన్నుమూశారు. ఆయన వయస్సు 80 సంవత్సరాలు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. కిడ్నీ, కాలేయ సంబంధ వ్యాధితో ఆయన మార్చి 13న ఏయిమ్స్‌లో చేర్చారు. అప్పటి నుంచి ఆయనకు చికిత్స అందిస్తున్నారు. ఈ ఉదయం ఆయన ఆరోగ్యం మరింత విషమించడంతో... వెంటిలేటర్‌ను కొనసాగిస్తూనే, ప్రత్యేక డాక్టర్లతో కూడిన బృందం ఆయనకు వైద్య చికిత్సను అందించింది. అవి ఫలించకపోవడంతో ఉదయం 10:44 నిమిషాలకు భిష్ట్.. తుదిశ్వాస విడిచారు. యోగి తండ్రి ఆనంద్ సింగ్ 1991 లో ఫారెస్ట్ రేంజర్‌గా పదవీ విరమణ చేశారు. అప్పటి నుంచి ఉత్తరాఖండ్ లోని యమకేశ్వర్ లోని పంచూర్ గ్రామంలో నివసిస్తున్నారు.

తండ్రి మరణానికి తీవ్రంగా దు:ఖిస్తున్నానని యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. అయితే కరోనా మహమ్మారి కారణంగా తాను అంత్యక్రియలకు హాజరు కాలేకపోతున్నానని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తన తండ్రి కడసారి చూపుకు కూడా నోచుకోలేకపోతున్నానని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. యోగి తండ్రి భౌతిక కాయాన్నిఉత్తరాఖండ్‌లోని పౌరీ గ్రామానికి తరలించారు. మంగళవారం ఉదయం అంతిమ సంస్కారాలు జరుగుతాయని ఆయన తరపు బంధువులు ప్రకటించారు. కాలేయం, మూత్రపిండాలకు సంబంధించిన అనారోగ్యంతో యోగి తండ్రి ఆనంద్ సింగ్ బిష్ట్ న్యూఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. మార్చి 13న ఆయన్ను ఎయిమ్స్‌లో చేర్పించారు. డాక్టర్లు తీవ్రంగా యత్నించినా ఆయన్ను కాపాడలేకపోయారు. ఆనంద్‌సింగ్ గతంలో ఉత్తరాఖండ్ అటవీశాఖలో రేంజర్‌గా పనిచేసేవారు.

ఇళ్లలోనే రంజాన్ ప్రార్థనలు

-ముస్లిం మతపెద్దలకు సిఎం జగన్ సూచన

అమరావతి,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): ఇళ్లలోనే రంజాన్ ప్రార్థనలు చేసుకోవాలని సీఎం వైఎస్ జగన్ ముస్లింలకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్లు, ముస్లిం మతపెద్దలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రపంచంలో, దేశంలో ఏం జరుగుతుందో అందరికీ తెలిసిందేనని అన్నారు. కరోనా వైరస్‌ను అధిగమించేందుకు గత కొన్ని రోజులుగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు సీఎం వైఎస్ జగన్ చెప్పారు. కరోనా కారణంగా ఉగాది, శ్రీరామనవమి, గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండగలను ఇళ్లలోనే చేసుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని గుర్తుచేశారు. ఇప్పుడు రంజాన్ సమయంలో కూడా ఇళ్లలో ఉండి ప్రార్థనలు చేసుకోవాల్సిన తప్పనిసరి పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి సహకరించి ఇళ్లలోనే రంజాన్ ప్రార్థనలు చేసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని అందరికి తెలియజేయాలని చెప్పారు. ఇది మనసుకు కష్టమైన మాట అయినా చెప్పక తప్పని పరిస్థితి అని సీఎం వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే నకిలీ వార్తలు, తప్పుడు ప్రచారాలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు సీఎం వైఎస్ జగన్‌కు విజ్ఞప్తి చేశారు. కర్నూలు జిల్లాలో కరోనా నివారణ చర్యలు బాగున్నాయి. అందరు కరోనా నివారణకు సహకరిస్తున్నారు. మీరు తీసుకుంటున్న చర్యలు బాగున్నాయి. కానీ కొన్ని చానళ్లు, పత్రికలు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నాయి. నకిలీ వీడియోలు, నకిలీ వార్తలు ప్రచారం చేస్తూ ప్రజల్లో లేనిపోని అపోహలు, భయాందోళనలు కలిగిస్తున్నాయి. కర్నూలు ఎమ్మెల్యేపై కూడా లేని పోని ప్రచారాలు చేస్తున్నారు. వీటిపై మీరు కఠిన చర్యలు తీసుకోవాలి' అని ముస్లిం మత పెద్దలు కోరారు. వారి విజ్ఞప్తిపై స్పందించిన సీఎం వైఎస్ జగన్.. అటువంటి ప్రచారం చేసేవారిపై నివేదిక పంపాలని కలెక్టర్లకు, ఎస్పీలకు సూచించారు. నకిలీ వార్తలు, తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని డీజీపీ గౌతం సవాంగ్‌ను ఆదేశించారు.

సత్తెనపల్లిలో యువకుడి మృతి

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చంద్రబాబు
కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నేత రంగబాబు

గుంటూరు,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): జిల్లాలోని సత్తెనపల్లిలో పోలీసుల దెబ్బలు తాళలేక గౌస్ అనే యువకుడి మృతి చెందాడు. బయటకు వచ్చిన అతడిపై పోలీసులు లాఠీ చేయడంతో గుండెపోటుతో మరణించాడు. ఈ ఘటనపై టీడీపీ అధినేత, చంద్రబాబు నాయుడు స్పందించారు.

యువకుడిపై దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. యువకుడు గౌస్ మృతి చెందడంపై చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మందుల దుకాణానికి వెళ్లిన ముస్లిం యువకుడిపై దాడి గర్హనీయమన్నారు. మృతుడి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

అలాగే పోలీసులు సంయమనం పాటించాలని చంద్రబాబు సూచించారు. అలాగే మృతి చెందిన గౌస్ కుటుంబాన్ని టీడీపీ నేత రాయపాటి రంగబాబు పరామర్శించారు. సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గౌస్ మృతదేహానికి ఆయన నివాళి అర్పించారు. అనంతరం రంగబాబు మాట్లాడుతూ.. పోలీసులు సంయమనంతో పనిచేయాలన్నారు. మెడికల్ షాపునకు వెళ్లిన ముస్లిం యువకుడిపై దాడి అత్యంత దారుణమన్నారు. మృతుడి కుటుంబానికి 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని రంగబాబు డిమాండ్ చేశారు. విపత్కర సమయంలో ప్రజలందరు బాధ్యతగా పోలీసులకు సహకరించాలన్నారు. ఇలాంటి ఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా చూడాలని రంగబాబు పేర్కొన్నారు.

యువకుడిపై పోలీసులు దాడి చేయలేదు: ఐజీ



గుంటూరు, ఏప్రిల్ 20: సత్తెనపల్లిలో చనిపోయిన షేక్‌గౌస్ అనే వ్యక్తి గుండెజబ్బుతో బాధపడుతున్నాడని ఐజీ ప్రభాకర్ రావు తెలిపారు. సత్తెనపల్లి ఘటన దురదృష్టకరం. అని అన్నారు. పోలీసుల దెబ్బలు తాళలేక గౌస్ మృతి చెందాడని అతని కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తుండటంతో ఐజీ స్పందించారు.

'లాక్‌డౌన్ నేపథ్యంలో గౌస్ అనే వ్యక్తిని ఆపేందుకు ఎస్సై రమేశ్ బాబు ప్రయత్నించారు. పోలీసులు యువకుడిపై దాడి చేయలేదు..ఎక్కడికి వెళ్తున్నావని మాత్రమే అడిగారు. అప్పటికే అతడికి చెమటలు పట్టి కిందపడిపోయాడు. కింద పడిపోయిన గౌస్‌ను వెంటనే పోలీసులు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గౌస్ మృతిచెందాడు. మృతదేహంపై గాయాలు కూడా పెద్దగా లేవు. గౌస్ మృతదేహానికి పోస్ట్‌మార్టం వీడియో తీయిస్తాం. ఈ ఘటనపై సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ ఆర్డీవోతో విచారణ జరుపుతున్నాం. ఎస్సై తప్పు ఉందని తేలితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఎస్సై రమేశ్ బాబును సస్పెండ్ చేస్తున్నాం. సరైన కారణంతోనే ప్రజలు బయటకు రావాలని కోరుతున్నామని' ఐజీ పేర్కొన్నారు.

సిఎం జగన్‌కు ప్రధాని మోడీ ఫోన్

-కరోనా చర్యలపై ఆరా

అమరావతి,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఫోన్ చేశారు. కోవిడ్ 19 నివారణకు తీసుకుంటున్న చర్యలపై ఇద్దరూ చర్చించుకున్నారు. రాష్ట్రంలో తీసుకుంటున్న చర్యలు, అనుసరిస్తున్న వ్యూహాలను సీఎం ప్రధానికి వివరించారు. రాష్ట్రంలో వైరస్ నివారణకు, వ్యాప్తిని అడ్డుకోవడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. టెస్టింగ్ సామర్థ్యాన్ని పెంచుకున్న అంశాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు.

జిల్లాలో కరోనా కట్టడికి కఠిన చర్యలు

అసత్య ప్రచారాలు చేస్తున్న విపక్షాలు: ఎమ్మెల్యే

కర్నూలు,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): జిల్లాలో కరోనా వైరస్ వ్యాపించకుండ అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ తెలిపారు. ప్రతిపక్షాలు ధన ప్రభావంతో తనపై ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కరోనా వైరస్ విజృంభణ కొనసాగుతుంటే మరోవైపు ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్

కరోనాపై వచ్చే ప్రతిఫోన్‌కాల్‌కు పోలీసులు స్పందించాలి

-కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్, ఏప్రిల్ 20 (నేటినిజం ప్రతినిధి): కరోనా వైరస్‌కు సంబంధించి



వచ్చే ప్రతిఫోన్‌కాల్‌కు స్పందించాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి కమీషనరేట్‌లోని వివిధస్థాయిలకు చెందిన అధికారులను ఆదేశించారు. కరోనా వైరస్‌నకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే వైద్యబృందాలకు సమాచారం అందించి, సమన్వయంతో సత్వరం సేవలందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

సోమవారంనాడు కమీషనరేట్ కేంద్రంలో నేరసమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ కరోనా వైరస్ వ్యాప్తిచెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్యులు అందించే సూచనలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రచారకార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కూరగాయల మార్కెట్లు, చికెన్,మటన్,చేపల, సూపర్‌మార్కెట్ల వద్ద జనం గుంపులుగా జమకూడి ఉండకుండా సామాజికదూరం పాటించడం, వ్యాప్తి నిరోధక చర్యల్లో భాగంగా మాస్కులను ధరించడం ప్రతిపౌరుణి బాధ్యతగా చెప్పాలని తెలిపారు. లాక్‌డౌన్, కర్ఫ్యూలను కఠినతరంగా అమలుచేయాలని ఆదేశించారు. అకారణంగా రోడ్లపైకి వచ్చేవారికి సంబంధించిన వాహనాలను సీజ్‌చేసి జరిమానాలు విధించాలని చెప్పారు. నిబంధనలు ఉల్లఘించే వారిపై తీసుకునే చర్యలపై కూడా అవగాహన కల్పించాలని సూచించారు. వైరస్ వ్యాప్తి నేపథ్యంలో రేయింబవళ్ళు ప్రజలకు సేవలందించేందుకు మానసికంగా,శారీరకంగా సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

నేరస్థుల సమాచారంపై పుస్తకం ఆవిష్కరణ

కరీంనగర్ కమీషనరేట్‌లో వివిధ నేరాలకు పాల్పడిన నేరస్థుల వివరాలతో క్రైంకంట్రోల్‌స్టేషన్(సిసిఎస్) పోలీసులు **"నో యువర్ క్రిమినల్స్-2020"** పేరిట రూపొందించిన పుస్తకాన్ని సోమవారం నాడు పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో స్నాచింగ్, అలవాటుపడిన నేరస్తులు(హెచ్‌బి), దృష్టి మరల్చినేరాలకు పాల్పడేవారు, ఎటియం దొంగతనాలు, ఆటోమోబైల్‌కు సంబంధించిన నేరాలకు పాల్పడేవారు, సాధారణ దొంగతనాలు, జేబుదొంగలు, షటర్ లిఫ్టింగ్(బీహార్‌గ్యాంగ్), కరుడుగట్టిన నేరాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిపై అమల్లో ఉన్న పిడియాక్ట్ తో జైల్లోఉన్న నేరస్థుల వివరాలను వివిధ విభాగాలుగా విభజించారు. సిసిఎస్ పోలీసులు కరీంనగర్ కమీషనరేట్ ఏర్పాటు తర్వాత మొట్టమొదటగా నేరస్థుల వివరాలతో ఈ పుస్తకాన్ని రూపొందించారు. జిల్లాలోని ఎస్ఐ ఆపైస్థాయి అధికారులందరికీ ఈ పుస్తకాలను అందించనున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పుస్తకంలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అవగతం చేసుకున్నట్లైతే నేరం జరిగిన తీరు, ఇలాంటి నేరాలకు పాల్పడే నేరస్థులపై ఒకనిర్ణయానికి వచ్చి ఆదిశగా కొనసాగి వేగవంతంగా దర్యాప్తు చేపట్టేందుకు దోహదపడుతుందన్నారు. కమీషనరేట్‌లో నేరాలకు పాల్పడిన నేరస్థులకు సంబంధించిన సమాచారం పై ప్రతి అధికారి అవగాహన కలిగిఉండాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు ఎస్ శ్రీనివాస్(ఎల అండ్ ఓ), జి చంద్రమోహన్(పరిపాలన), ఎసిపిలు పి అశోక్, విజయసారధి, మదన్‌లాల్, శ్రీనివాస్, ఎస్ శ్రీనివాసరావు, సోమనాథం, శంకర్‌రాజు, ఎస్‌బిఐ ఇంద్రసేనారెడ్డిలతోపాటుగా వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు: మంత్రి జగదీశ్ రెడ్డి

నల్లగొండ, ఏప్రిల్ 20:: బత్తాయి, నిమ్మ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. నల్లగొండ బత్తాయి మార్కెట్‌లో బత్తాయి కొనుగోళ్లను ఆయన ప్రారంభించారు. బత్తాయి, నిమ్మ కొనుగోళు సజావుగా జరిగేలా, అవి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అయ్యేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ధాన్యం సేకరణ సజావుగా సాగుతున్నదని, రవాణా సౌకర్యంతోపాటు తగినన్ని గన్నీ బ్యాగ్‌లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. రైతులపై లాక్‌డౌన్ ప్రభావం పడకుండా సీఎం కేసీఆర్ శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలంతా మే 7 వరకు లాక్‌డౌన్ నిబంధనలను పాటించాలని సూచించారు.

స్టేట్ ఎట్ హోమ్ నిరసనలు.. ట్రంప్‌పై భగ్గుమంటున్న గవర్నర్లు

హైదరాబాద్, ఏప్రిల్ 20: అమెరికాలో విచిత్ర పరిస్థితి నెలకొన్నది. దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. వివిధ రాష్ట్రాల గవర్నర్ల మధ్య మాటల యుద్ధం నడుస్తున్నది. స్టేట్ ఎట్ హోమ్ ఆదేశాలపై శ్వేతసౌధం నుంచి భిన్న స్వరాలు వినిపిస్తున్న నేపథ్యంలో.. అమెరికా రాష్ట్రాల్లో పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉన్నది. స్టేట్ ఎట్ హోమ్ లాంటి కఠిన ఆంక్షలను ఎత్తివేయాలని కొందరు ఆందోళనకారులు దేశవ్యాప్తంగా భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. అయితే వారిని సమర్థిస్తూ ట్రంప్ ట్వీట్ చేశారు. దీన్ని కొన్ని రాష్ట్రాల గవర్నర్లు వ్యతిరేకించారు. దేశాధ్యక్షుడే ఆందోళనకారుల్ని రెచ్చగొట్టడం ఏమిటని వాషింగ్టన్ డెమొక్రటిక్ గవర్నర్ జే ఇన్‌లీ ఆరోపించారు. ఇలా రెచ్చగొట్టడం ప్రమాదకరమని, ఎందుకంటే ప్రాణాలను కాపాడే ఆంక్షలను వారు విస్మరిస్తున్నారని ఆయన అన్నారు.జీవనోపాధి కోల్పోయిన వేలాది మంది వీధుల్లో ఆందోళనలు చేపడుతున్నారు. ట్రంప్ మద్దతుదారులు సోషల్ డిస్టాన్సింగ్ నియమావళిని ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. స్టేట్ ఎట్ హోమ్ ఆదేశాలను గవర్నర్లు ఎత్తివేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. మిచిగన్‌లో భారీ ప్రదర్శన చేపట్టారు. అయితే ఆంక్షల నుంచి స్వేచ్ఛ కల్పించాలంటూ ఇటీవల ట్రంప్ కొందరు డెమొక్రటిక్ గవర్నర్లను కోరారు. కరోనా నుంచి తప్పించుకునేందుకు లాక్‌డౌన్ లాంటి ఆంక్షలు అమలు చేస్తుండగా, మరోవైపు ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందన్న భయంతో జనం ఆందోళనకు దిగుతున్నారు. దేశంలోని అనేక ప్రాంతాలు సాధారణ స్థితి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ట్రంప్ చెప్పారు. కొందరు గవర్నర్లు మాత్రం ఫెడరల్ ప్రభుత్వ వైఖరి సరిగా లేదని ఆరోపిస్తున్నారు.ఎందుకు కఠిన ఆంక్షలు పెట్టిన ట్రంప్ ప్రభుత్వమే వాటిని ఉల్లంఘిస్తుదని వేసిన ప్రశ్నకు ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్ సమాధానం ఇవ్వలేకపోయారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకు వైరస్ వల్ల లక్షా 65 వేల మంది చనిపోయారు. అమెరికాలో వైరస్ సోకిన వారి సంఖ్య 7 లక్షలు దాటింది. ఇక మరణించిన వారి సంఖ్య 41 వేలుగా ఉన్నది. అయితే మే ఒకటవ తేదీ కన్నా ముందే దేశంలో ఆంక్షలను సడలించాలని ట్రంప్ ప్రభుత్వం భావిస్తున్నది. కానీ వైరస్ నియంత్రణకు విస్తృత స్థాయిలో పరీక్షలు చేపట్టాలని హెల్త్ నిపుణులు చెబుతున్నారు. ఆయా రాష్ట్రాల గవర్నర్లే జాప్యం చేస్తున్నట్లు ట్రంప్ ఆరోపిస్తున్నారు. కానీ గవర్నర్లు మాత్రం ఫెడరల్ ప్రభుత్వ వైఫల్యం వల్ల విస్తృత స్థాయిలో పరీక్షలు జరగడంలేదంటున్నారు.

రాష్ట్రంలో మే 7వ తేదీ వరకు లాక్‌డౌన్

హైదరాబాద్, ఏప్రిల్ 20:రాష్ట్రంలో మే 7వ తేదీ వరకు లాక్‌డౌన్ కొనసాగుతుందని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. సోమవారం నుంచి కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెస్తున్న నడలింపులేవీ తెలంగాణలో వర్తించబోవని స్పష్టంచేశారు. లాక్‌డౌన్‌కు సంబంధించి గతంలో విధించిన నిబంధనలన్నీ యథావిధిగా అమల్లో ఉంటాయని వెల్లడించారు. మే 5వ తేదీన రాష్ట్ర మంత్రి మండలి సమావేశమై జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు, రాష్ట్రంలో పరిస్థితిని బట్టి లాక్‌డౌన్‌పై నిర్ణయం తీసుకొంటుందన్నారు. జాతీయ స్థాయి తో పోలిస్తే రాష్ట్రంలో కరోనా కేసుల సంఖ్య, వృద్ధిరేటు, మరణాలు అన్నీ తక్కువగా ఉన్నాయని, పరిస్థితి నియంత్రణలోనే ఉన్నదని పేర్కొన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని పునరుద్ఘాటించారు. కంటైన్మెంట్ ప్రాంతాల్లో కఠినంగా నిబంధనలను అమలుచేస్తామని, ఆ ప్రాంతాల్లోని ప్ర జలు పూర్తిగా సహకరించాలని కోరా రు. అన్ని రకాల సామూహిక ప్రార్థనలను రద్దుచేస్తున్నట్లు తెలిపారు. అన్ని మతాలవారూ ఇందుకు సహకరించాలని కోరారు. వైద్య, మున్సిపల్, హెచ్‌ఎండీఏ, పారిశుద్ధ్య కార్మికులకు గత నెలలో ఇచ్చిన సీఎం గిఫ్ట్ ఈ నెల కూడా ఇస్తామని ప్రకటించారు. పోలీసులకు కూడా ఈ నెల జీతంతోపాటు పదిశాతం సీఎం గిఫ్ట్ కింద ఇస్తామని పేర్కొన్నారు. పెన్షన్‌దారులకు ఈ నెల 75% పింఛన్ ఇస్తామని తెలిపారు. ఆసరా పింఛన్లు యథాతథంగా కొనసాగుతాయన్నారు. రాష్ట్రంలో కిరాయిదారులనుంచి మూడు నెలలపాటు యజమానులు అద్దె వసూలుచేయవద్దన్నారు. 2020-21లో ప్రైవేట్‌సూళ్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ట్యూషన్ ఫీజు పెంచవద్దని, ఆ ఫీజును కూడా నెలవారీగా వసూలుచేయాలని, ఇతర పేర్లతో అదనంగా ఒక్క రూపాయి కూడా వసూలు చేయవద్దని ఆదేశించారు. ఆహార పదార్థాలు సరఫరాచేసే స్విగ్గీ, జొమాటో లపై నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు. పరిశ్రమలు ప్రతి నెలా చెల్లించే ఫిక్స్‌డ్ విద్యుత్ చార్జీలను ఏప్రిల్ మే నెలలకు రద్దుచేస్తున్నట్లు వెల్లడించారు. ఆస్తిపన్ను కూడా పెనాల్టీ లేకుండా మే 31 వరకు చెల్లించవచ్చన్నారు. ప్రతిష్ఠాత్మక దవాఖానగా గచ్చిబౌలి క్రీడా సముదాయాన్ని మారుస్తున్నట్లు వివరించారు. తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (టిమ్స్)గా నామకరణం చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. వ్యవసాయ రంగానికి సంబంధించినంత వరకు వరితోపాటు మక్కలు, జొన్నలు, శనగలు, కందులు, పొద్దుతిరుగుడు పంటలను కొంటామని పేర్కొన్నారు. ఎరువులకు తాత్కాలిక గోదాములుగా ఫంక్షన్‌హాళ్లను వినియోగించుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ఆదివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సుదీర్ఘంగా జరిగింది. రాష్ట్రంలో కరోనా కట్టడి చర్యలు, లాక్‌డౌన్ పరిస్థితులు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మినహాయింపులపై తీవ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకొన్నారు. క్యాబినెట్ సమావేశం అనంతరం నిర్ణయాలను సీఎం కేసీఆర్ మీడియాకు వెల్లడించారు. ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ ప్రసంగం ఆయన మాటల్లోనే..

7 వరకు లాక్‌డౌన్

రాష్ట్ర క్యాబినెట్ కూలంకషంగా చర్చించిన తర్వాత మే 7 వరకు లాక్‌డౌన్ పొడిగించాలని నిర్ణయం తీసుకొన్నాం. కేంద్రం విధించిన గడు వు మే 3 వరకు ఎలాగైనా ఉంటుంది. దానికి అదనంగా మన రాష్ట్రంలో మరో నాలుగు రోజులు ఎక్కువగా పెంచుకుంటున్నం. మే 7న కూడా లాక్‌డౌన్ ఉంటుంది. 8న రిలీజ్ అవుతుంది. గతంలో జారీచేసిన మార్గదర్శకాల అమలు యథావిధిగా ఉంటుంది. కూరగాయలు, పాలు, పెట్రోలు వంటి ప్రజా అవసరాలు, నిత్యావసర వస్తువులు ప్రజలకు అందుబాటులో ఉంటాయి. రాత్రి కర్ఫ్యూ ఉం టుంది. పిండిమరలు, నూనె మిల్లులు, ఫార్మాకంపెనీల వంటివాటికి అనుమతులు కొనసాగుతాయి. చాలా కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకొన్నాం. ఈ విషయా న్ని పూర్తిగా సమీక్షించడంకోసం మే 5న మళ్లీ క్యాబినెట్ సమావేశం నిర్వహించుకొంటున్నం. ఆ రోజుకు ప్రపంచంలో.. దేశంలో.. రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితి ఉంటుందన్న దాన్ని బట్టి.. ప్రజల ఆలోచనాసరళిని కూడా పరిశీలించి నిర్ణయం తీసుకొంటాం. తెలంగాణలో ఎలాం టి సడలింపులు ఉండవు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు.. వైరస్‌వ్యాప్తి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నం. స్థానిక పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా కఠిన నిర్ణయాలు తీసుకోవచ్చని కేంద్రమే తన మార్గదర్శకాల్లో స్పష్టంచేసింది. 1897 ఎపిడమిక్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ యాక్టు కింద కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి అధికారాలుంటాయో రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా అవే ఉంటాయి.

క్యాబినెట్ నిర్ణయాలపై జీవో జారీ చేస్తున్నం

క్యాబినెట్ సమావేశంలో పరిస్థితులన్నింటిపై చర్చించినం. మన రాష్ట్రంలో సమస్య మూడు రకాలుగా విస్తరించింది. మొదటిది విదేశీ ప్రయాణికులతో వచ్చింది అది వందశాతం సుఖాంతమైంది. విదేశీ ప్రయాణికులు 64 మంది ఉండే. వారిలో ఎవరూ చనిపోలేదు. అంతా డిశ్చార్జి అయ్యారు. ఆ సమయంలో మన దగ్గర క్వారంటైన్‌లో ఉన్న 26 వేల మంది కూడా క్షేమంగా ఉన్నారు. ఆ తర్వాత.. నిజాముద్దీన్‌కు వెళ్లివచ్చినవారి సమస్యనే ఇంకా కొనసాగుతున్నది. వాళ్ల ఫ్యామిలీ మెంబర్లు, సెకండరీ కాంటాక్ట్‌లు ఉన్నవాళ్లు, వాళ్లు ఉన్నచోట, కూర్చున్నచోట్ల, తిన్నచోట్ల నుంచి రకరకాలుగా సమస్యలు వస్తున్నయి. దానిపై పరిశోధన చేస్తున్నం. అది ఎక్కడ నిలిచిపోతే అప్పట్నుంచి సమస్య ఆగిపోతుంది. 13, 14 ఇతర కేసులున్నాయి. దీనికి సంబంధించిన బేస్ మనకు దొరికితే చాలావరకు రాష్ట్రం బాగుపడే అవకాశం ఉంటుంది. వైద్యారోగ్యశాఖ మంత్రి, ఆ శాఖ అధికారులు అందించిన సమాచారం ప్రకారం తెలంగాణ మే ఒకటో తేదీ తర్వాత ఈ సమస్య నుంచి బయటపడే అవకాశమున్నట్లు తెలుస్తున్నది. ఇప్పుడు చికిత్సలో ఉన్నవారు, క్వారంటైన్‌లో ఉన్నవారు అంతా అప్పటికి డిశ్చార్జి అవుతారు. ఈలోగా కొన్ని కొత్త కేసులు వచ్చే అవకాశం కూడా ఉన్నది. పరీక్షల్లోనూ హెచ్చుతగ్గులు వస్తుంటయి. మే ఒకటి తర్వాత కేసులు తగ్గుతాయని అంచనా వేస్తున్నరు. అట్లనే కావాలని దేవుడిని కోరుకుంటున్నం. జాగ్రత్తగా లేకపోతే దెబ్బతినే ప్రమాదమున్నది.

ఇదీ తెలంగాణ కరోనా పరిస్థితి

తాజా నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఇప్పటివరకు 186 మంది కోలుకొని అన్ని పరీక్షల తర్వాత డిశ్చార్జి అయ్యారు. చికిత్సలో ఇంకా 651 మంది ఉన్నారు. ఇందులో ఎవరి పరిస్థితీ విషమంగా లేదు. అందరూ కోలుకొని డిశ్చార్జి కావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. వరంగల్ రూరల్, యాదాద్రి-భువనగిరి, వనపర్తి, సిద్దిపేట జిల్లాల్లో ఎలాంటి కేసులు లేవు. దేశంలో ఎనిమిదిరోజులకోసారి కరోనా పాజిటివ్ కేసులు రెట్టింపు అవుతుంటే.. తెలంగాణలో పదిరోజుల కంటే ఎక్కువ పడుతున్నది. అంటే తెలంగాణలో నియంత్రణలోనే ఉన్నది. మరణాల రేటు దేశస్థాయిలో 3.22 శాతంగా ఉంటే.. తెలంగాణలో 2.44 శాతంగా ఉన్నది. దేశంలో ప్రతి పది లక్షల మందిలో 254 మందికి పరీక్షలు చేస్తుండగా.. తెలంగాణలో 375 మందిని పరీక్షిస్తున్నాం. పరీక్షల్లో కూడా దేశ సరాసరి కంటే ఎక్కువగానే ఉన్నాం.

అన్నిరకాలుగా సిద్ధంగా ఉన్నం..

ప్రారంభంలో వైద్యసిబ్బందికి అవసరమయ్యే రక్షణ పరికరాలు తక్కువ ఉన్నాయి. ఇప్పుడు పూర్తిస్థాయిలో పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. పీపీఈ కిట్లు, ఎన్-95 మాస్కుల సరఫరా కొనసాగుతున్నది. అవసరానికి మించి పరికరాలను అందుబాటులో ఉంచుకుంటున్నం. ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నం. జబ్బును నియంత్రించేందుకు మందులు కూడా సమృద్ధిగా ఉన్నయి. కరోనా మాత్రమే కాకుండా ఇతర వైద్యసేవలకూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నం. ప్రసవ సమయంలో గర్భిణులను అమ్మ ఒడి వాహనాల్లో దవాఖానకు తీసుకువెళ్లడం.. ప్రసవం తర్వాత వారిని సురక్షితంగా ఇంటి వద్ద వదిలిపెట్టడం.. తలసేమియా, కిడ్నీ రోగులకు డయాలసిస్ సేవలు, క్యాన్సర్ రోగులకు కీమోథెరపీ, టీబీ రోగులకు వైద్యసేవలు ఇలా ఎవరూ ఇబ్బంది పడకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నం.

ఏకైక ఆయుధం లాక్‌డౌనే

ప్రపంచంలో ఇప్పటికీ కరోనా వ్యాధికి సరైన మందులేదు, ఇప్పటివరకు ఉన్నవి ఉపశమన చర్యలే తప్ప, వ్యాధి నిర్మూలనకోసం వాడే మందులు లేవు. ఇది గ్యారంటీ. హైడ్రాక్సీ క్లోరోక్విన్, జ్వరం తగ్గించడానికి పారాసెటమాల్, టెంపరేచర్ తగ్గించడానికి తప్పితే.. అజిత్రోమైసిన్ టాబ్లెట్ తప్ప నిర్దిష్టమైన మందు లేదు. వ్యాక్సిన్ అంత సులువుగా తయారుకాదు. సమయం పడుతుంది. మనం అరికట్ట కలిగేది ఏంది? కేంద్రంకానీ, రాష్ట్రంకానీ ఇంకొకలు కాని అరికట్టగలిగేది ఏందీ? వ్యాధి ఒకేసారి వేలు, లక్షల మందికి సోకకుండా, మరణాలు సంభవిం చకుండా నిరోధించడమే. ఇందుకు ఒకే ఒక ఆయుధం లాక్‌డౌన్. మనకు ఇంకో ఆయుధం లేదు. నేను పదే పదే చెప్తున్నా.. ప్రజలు అర్థం చేసుకొంటున్నరు. వేరే గత్యంతరంలేదు. కరోనాకు గురికావొద్దని ఏ వ్యక్తికి ఆ వ్యక్తి.. ఏ కుటుంబానికి ఆ కుటుంబం.. ఏ ఊరికి ఆ ఊరు.. ఏ బస్తీకి ఆ బస్తీ అనుకోవాలి.. ఇంతకుమించిన మందు, ఆయుధం మనదగ్గర లేదు. మన సమాజం ప్రతిజ్ఞ తీసుకుంటే వందశాతం అరికట్టవచ్చు. అందరు కూడా సహకరించాలి. ప్రభుత్వ సహకారం అవసరమైతే డయల్ 100కి ఫోన్ చేయండి. మీ శాసనసభ్యులు, అధికారులు, సర్పంచ్‌లకు తెలుపండి. ప్రభుత్వం మీ కష్టాలు తొలిగించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తుంది. ప్రజలు, ప్రభుత్వం కలిసి ఎదుర్కొంటే.. ఈ ఉత్పాతం.. ఈ ప్రమాదం నుంచి మనల్ని మనంరక్షించుకోవచ్చు.

నిర్లక్ష్యం చేస్తే నష్టపోతాం..

కొన్ని దేశాలు చాలా స్ట్రిక్ట్‌గా ఉండి వ్యాధి తీవ్రతను అరికట్టడంలో సక్సెస్‌అయ్యాయి. ఎవరైతే నిర్లక్ష్యం చేశారో వాళ్లు నష్టపోయారు. మన తెలంగాణలో కరోనా వల్ల మరణించినవారి సగటుశాతం 2.44. కొన్ని దేశాల్లో మరణాలు 14% ఉన్నాయి. అమెరికాలో ఒక ఇంట్లో గుర్తుతెలియని మృతదేహాలు 27 ఉన్నాయని నా మిత్రుడొకరు చెప్పారు. అవి మనుషుల శవాలేనా? మున్సిపాలిటీ కుక్కలకన్నా ఆధ్వాన్నమైపాయె. ఇలాంటి పరిస్థితి రాకూడదంటే మన దగ్గర ఉన్న ఏకైక ఆయుధం లాక్‌డౌన్. కొంతమంది అక్కడక్కడ దుర్మార్గం చేస్తున్నారు. కూరగాయల దగ్గర కూడ.. మీరు ఉదయం నుంచి సాయంత్రందాక కుల్లా పెట్టారు. నాలుగు గంటలు చాలదా సార్ మిగతా సమయమంతా కర్ఫ్యూ పెట్టాలని పాత నగరానికి చెందిన మజ్లిస్ ఎమ్మెల్యేనే స్వయంగా నాకు చెప్పారు. ఎక్కువ సమయం ఉంటే గుంపులు, గుంపులు చేరరు. ఆ వెసులుబాటు ప్రజలకు ఉండాలి, ఒకటేసారి వెళ్లి షాపుల మీద పడవద్దు అని ఉదయం నుంచి సాయంత్రం వరకు పెట్టుకున్నం, దానిని అలాగే సద్వినియోగం చేయాలి. కొందరు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం 4 గంటలకు వెళ్లవచ్చు. ఆ బుద్ధిమంతునితనం ప్రజలే ప్రదర్శించాలి.

ప్రజలంతా కోరుకొంటున్నరు

లాక్‌డౌన్‌పై ప్రభుత్వం తరఫున సర్వేచేయించినం. 94 నుంచి 95 శాతం వరకు మంది కచ్చితంగా లాక్‌డౌన్‌ను పొడిగించాలని సర్వేలో స్పష్టంగా చెప్పారు. కొన్ని టీవీ చానళ్లు కూడా చర్చ పెట్టాయి. అక్కడ కూడా 92 శాతం లాక్‌డౌన్ పొడిగించాలనే అభిప్రాయం వచ్చింది. టీన్యూస్, ఎన్టీవీ, టీవీ9 వాళ్లు చేశారు. ఎన్టీవీ వాళ్ల దాంట్లో 92 శాతం మంది కొనసాగించాలని అన్నారు. 'నమస్తే తెలంగాణ' పేపరు వాళ్లుచేసిన సర్వేలో కూడా లాక్‌డౌన్ కొనసాగించాలనే వచ్చింది. ప్రజలం తా ఇదే అభిప్రాయాన్ని వెలువరించారు. వ్యక్తిగతంగా నేను చాలామందితో మాట్లాడిన. ఒక్కో జిల్లా.. నియోజకవర్గంలో నలుగురి పేర్లు తీసుకుని అభిప్రాయాలు తీసుకున్న. వారిలో డాక్టర్లున్నరు, లాయర్లున్నరు, రైతులున్నరు, కూలీలున్నరు, యువకులున్నరు. ప్రతి జిల్లాలో పదిమంది కిపైగా ఎక్కువగా మాట్లాడినం. లాక్‌డౌన్ ఎత్తివేసినా, సడలింపు చేసినా, ఉపయోగంలేదని చెప్పారు. వ్యాధి తగ్గనపుడు లాక్‌డౌన్‌కు సడలింపులు ఎందుకిస్తారని ప్రశ్నించారు. వ్యాధి తగ్గిందా అని ప్రశ్నించారు. అవసరమైతే మే నెలాఖరు వరకు కొనసాగించాల్సిందేనన్నారు.

కంటైన్మెంట్ జోన్లలో ప్రజలు సహకరించాలి

కంటైన్మెంట్ జోన్లలో చాలా కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుంది. దీనిపై డీజీపీని ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని సూచించాం. కంటైన్మెంట్ అంటేనే నిలువరించడమని అర్థం. అక్కడికక్కడే వైరస్ వ్యాప్తి చెందకుండా దాన్ని కట్టడిచేయాల్సి ఉంటుంది. అలా నిలువరించడంలో విఫలం కావద్దు. కంటైన్మెంట్ జోన్లలో సీరియస్‌గా ఉండాలి. మంత్రులు, అధికారులు ఆ ప్రాంతాల్లో తిరిగారు. ప్రజలకు వివరించారు. కంటైన్మెంట్ జోన్లలోని ప్రజలకు కూడా ప్రత్యేకంగా విజ్ఞప్తిచేస్తున్నా. దయచేసి ఎట్టి పరిస్థితుల్లో కంటైన్మెంట్ ఫాలో కావాలి. ఇది మన రాష్ట్రం కోసం.. మన ప్రజల కోసం కాబట్టి నిర్లక్ష్యం చేయవద్దు. వేరే విధంగా అనుకోకుండా ఫాలో కావాలని కంటైన్మెంట్ ఏరియాలో ఉండే ప్రజలను కోరుతున్న. వందశాతం కూరగాయలు, పాలు, ఇతర నిత్యావసరాలన్నీ ఇండ్లకు పంపిస్తున్నాం. కంటైన్మెంట్ అంటే ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు.. కంటైన్మెంట్ చేసే ఏరియాలో 80 వేల మంది ప్రజలే ఉన్నారు, మొత్తం రాష్ట్రం లేదు.

మార్చి మాదిరిగానే వేతనాలు

ప్రజాప్రతినిధులు, ఉద్యోగులకు మార్చిలో ఇచ్చిన వేతనాల మాదిరిగానే ఏప్రిల్ నెల వేతనాలు ఇస్తామని సీఎం కేసీఆర్ స్పష్టంచేశారు. 'ఉద్యోగుల వేతనాల్లో 50 శాతం, ప్రజాప్రతినిధుల వేతనాల్లో 75 శాతం కోత కొనసాగుతుంది. పెన్షనర్లలో 1.11 లక్షల కుటుంబాల్లో సెకండ్ పెన్షనర్స్ ఉన్నారు. ఫ్యామిలీ పెన్షన్ స్వీకరించేవారికి 50 శాతం మాత్రమే పింఛన్ వస్తుంది. అవి సరిపోవడం లేదని ప్రభుత్వానికి అభ్యర్థనలు వచ్చాయి. అందువల్ల వారికి 75 శాతం చెల్లిస్తాం. వారి ఇబ్బందులు తొలుగుతాయి. వైద్య, మున్సిపల్, హెచ్‌ఎండీఏ, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి ఇచ్చే నగదు ప్రోత్సాహకం కింద 10 శాతం అదనపు గ్రాస్ వేతనం ఏప్రిల్‌లో కూడా కొనసాగుతుంది. చాలా మంది పోలీస్ సిబ్బంది రాత్రింబవళ్లు కంటిమీద కునుకులేకుండా పనిచేస్తున్నారు. లైఫ్‌ను కూడా రిస్క్ చేసుకుంటూ ఎండనకా, వాననకా తిండిలేకుండా పనిచేస్తున్నారు. పోలీసులకు, సిబ్బందికి కూడా ఏప్రిల్ నెల వేతనం ఇచ్చేటప్పుడు 10శాతం నగదు ప్రోత్సాహకాన్ని సీఎం గిఫ్ట్ కింద ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించింది. విద్యుత్ సిబ్బంది రాత్రింబవళ్లు పనిచేస్తున్నారు. జనరేటర్లు, ట్రాన్సిమిషన్లు కావొచ్చు, డిస్ట్రిబ్యూషన్లు కావొచ్చు చాలా అద్భుతంగా పనిచేస్తున్నాయి. వాళ్లు పనిచేశారు కాబట్టి పంటలు బాగా పండాయి. 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అయ్యింది. ఈ శాఖలో అందరూ కీలకమైన అధికారులే. చిన్నస్థాయి ఉద్యోగులే పెద్దసంఖ్యలో ఉన్నారు. వీరిని ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది అంటారు. వారితోపాటు ఆర్టిజన్స్ కలిపి రాష్ట్రంలో 34,512 మంది ఉన్నారు. జెన్‌కో, ట్రాన్స్‌కో, ఇతర డిస్ట్రిబ్యూటర్లు కలిపి విద్యుత్ విభాగంలో పనిచేస్తున్నవారికి గతంలో 50 శాతం వేతనాలు చెల్లించాం. ఏప్రిల్‌లో 100 శాతం వేతనం చెల్లించాలని క్యాబినెట్‌లో నిర్ణయించాం. వారిసేవలు అత్యవసరం కాబట్టి 100 శాతం వేతనం ఇస్తాం. వారికి ఇబ్బందులు తొలుగుతాయి' అని సీఎం వివరించారు.

సీఎంకు ఉద్యోగ జేఏసీ, పెన్షనర్ల ధన్యవాదాలు

లాక్‌డౌన్‌ను మే 7 వరకు పొడిగించడంతోపాటు ఏప్రిల్‌లో పెన్షనర్లకు 75 శాతం సొమ్ము చెల్లించాలని నిర్ణయించిన సీఎం కేసీఆర్‌కు తెలంగాణ ఉద్యోగ జేఏసీ, పెన్షనర